జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన


న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 195 విశాఖపట్నం | గురువారం 31 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఏప్రిల్ 7న ఏపీ మంత్రులందరూ రాజీనామా ?



ఏపీ కేబినెట్‌లోని మంత్రులందరూ ఏప్రిల్ 7న తమ చివరి క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాజీనామాలు సమర్పించనున్నారు. ఇది ముఖ్యమంత్రి తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడానికి సులభతరం చేస్తుంది. ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశాన్ని ఏప్రిల్ 7న నిర్ణయించారు. మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడానికి వీలుగా రాజీనామాలు ఇవ్వాలని ఆయన తన మంత్రివర్గ సహచరులను కోరతారని ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఆయన మంత్రివర్గాన్ని పునరుద్ధరించడానికి శ్రీరామ నవమి మరుసటి రోజు ఏప్రిల్ 11ని ఇప్పటికే నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం 24 మంది కొత్త ముఖాలతో కేబినెట్‌లోకి వెళ్తారని చెప్పినా జగన్ మోహన్ రెడ్డి మనసు మార్చుకున్నారని సమాచారం. ప్రస్తుత కేబినెట్‌లో కనీసం నలుగురైదుగురు మంత్రులను ఆయన కొనసాగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కులం, జిల్లాల వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గాన్ని రూపొందించేందుకు కసరత్తు చేశారు. ఐదుగురు ఉపముఖ్యమంత్రులు ఉన్న తన కేబినెట్ ప్రాథమిక నిర్మాణాన్ని మార్చకూడదని కూడా ఆయన భావిస్తున్నట్లు సమాచారం. పార్టీలో రెడ్డి సామాజికవర్గం ఆధిపత్యం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి తన మొదటి క్యాబినెట్ సంకలనంలో చేసిన విధంగానే సామాజికవర్గాన్ని తగ్గించినట్లు తెలిసింది. ప్రస్తుత కేబినెట్‌లో ముఖ్యమంత్రితో పాటు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి, దివంగత మేకపాటి గౌతంరెడ్డి ముగ్గురు కేబినెట్ మంత్రులు ఉన్నారు. ఈ సారి ఆయన జాబితాలోకి మరో రెడ్డిని చేరుస్తారని చెబుతుండగా, కొత్త పేరు కూడా మహిళా ప్రాతినిధ్య వర్గంలోకి వెళ్లిపోవడంతో ఆయనకు కాస్త ఊరటనిస్తోంది.

# జిల్లాల పునర్విభజనకు ముహూర్తం ఖరారు

## జిల్లాల పునర్విభజనపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: కొత్త జిల్లాల ఏర్పాటుపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. కొత్త జిల్లాల అవతరణ, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్తులో నిర్మించనున్న పరిపాలనా సముదాయాల నిర్మాణం తదితర అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. ఏప్రిల్ 4 ఉదయం 9:05 నుంచి 9:45ల మధ్య కొత్త జిల్లాల అవతరణకు ముహూర్తం ఖరారు కాగా, దీనికి సీఎం ఆమోదం తెలిపారు. ఏప్రిల్ 6న వాలంటీర్ల సత్కారం, ఏప్రిల్ 8న వసతి దీవెన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి వివరాలను సీఎంకు నివేదించిన సీఎస్ సహా, ఇతర ఉన్నతాధికారులు

కొత్తజిల్లాలకు సంబంధించి ప్రజలనుంచి 16,600 సలహాలు, అభ్యంతరాలు వచ్చాయన్న అధికారులు

ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా చేయాల్సిన మార్పులు, చేర్పులు చేశామన్న అధికారులు

ప్రజలు, ప్రజాప్రతినిధులతో చర్చించిన తర్వాతనే కలెక్టర్ల సిఫార్సులు చేశారన్న అధికారులు

సిబ్బంది విభజన, వారికి పోస్టింగుల్లో సిక్స్ పాయింట్ ఫార్ములా, రాష్ట్రపతి ఉత్తర్వులు.. అన్నింటినీ పరిగణలోకి తీసుకున్నామన్న అధికారులు

వీటిని పరిగణలోకి తీసుకునే కొత్త జిల్లాల పాలనాయంత్రాంగం నిర్మాణం, పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలు తయారుచేశామన్న అధికారులు

కొత్తజిల్లాలకు సిబ్బంది వెళ్లేలోగా అన్ని ఏర్పాట్లు **(మిగతా 2లో..)**

# ఏపీలోని రహదారులపై 466 బ్లాక్ స్పాట్స్: నితిన్ గడ్కరీ

**రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబు**



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం 2016-2018 మధ్య రాష్ట్రంలోని జాతీయ రహదారులపై 466 ప్రమాదకరమైన స్థలాలు (బ్లాక్ స్పాట్స్) గర్తించినట్లు రాజ్యసభలో బుధవారం రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్‌లను నిర్ధారించేందుకు తమ మంత్రిత్వ శాఖ ఒక ప్రోటోకాల్‌ను రూపొందించిందని మంత్రి తెలిపారు. జాతీయ రహదారిపై 500 మీటర్ల భాగంలో మూడేళ్లలో ఐదు రోడ్డు ప్రమాదాలు జరిగినా లేదా ఈ ప్రమాదాలలో 10 మంది మరణించినా ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్‌గా గుర్తిస్తారు. ఆ విధంగా గుర్తించిన బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దేందుకు తాత్కాలిక చర్యలతోపాటు శాశ్వత చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. జాతీయ రహదారులపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించడానికి ముందుగానే వాటిని నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులందరికీ తమ మంత్రిత్వ శాఖ గత ఏడాది సెప్టెంబర్‌లో లేఖ రాసినట్లు తెలిపారు. జాతీయ రహదారులు అభివృద్ధి చేయడానికి ముందుగానే రోడ్డు సేఫ్టీపై ఆడిట్ నిర్వహించి ఆయా నివేదికలను జాతీయ రహదారుల నిర్మాణంలో పాలుపంచుకునే సంస్థలతో పంచుకోవడం జరుగుతుందని అన్నారు. కొత్తగా చేపట్టబోయే రోడ్డు ప్రాజెక్ట్‌లు ఏవైనా ముందుగా రోడ్డు సేఫ్టీ ఆడిట్ పూర్తయిన తర్వాతే నిర్మాణం ప్రారంభించాలని కూడా మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించిన బ్లాక్ స్పాట్‌లలో దాదాపు 80 శాతం వరకు శాశ్వత ప్రాతిపదికన సరిదిద్దినట్లు మంత్రి వెల్లడించారు.

# ఏపీలో విద్యుత్ ఛార్జీల మోత



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ వినియోగ ఛార్జీలు భారీగా పెరిగాయి. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిర్ణయం తీసుకున్న ఎలక్ట్రికల్ కంట్రోల్ కమిషన్ ఈ మేరకు బుధవారం ప్రకటన చేసింది. పెరిగిన విద్యుత్ ఛార్జీలు ఆగస్టు నుంచి అమలులోకి రానున్నాయని ఎలక్ట్రిక్ కంట్రోల్ కమిషన్ వెల్లడించింది. విద్యుత్ వినియోగంలో 30 యూనిట్లకు గానూ 45 పైసలు, 31 నుంచి 75 యూనిట్ల వరకు 95 పైసలు.. 76 - 125 మధ్య యూనిట్లకు రూ. 1.40.. 126 నుంచి 225 యూనిట్ల వరకు రూ. 1.57.. ఆ తర్వాత 226 - 400 మధ్య యూనిట్ల విద్యుత్ వినియోగానికి రూ. 1.16.. అదే విధంగా 400 ఆపై యూనిట్ల వినియోగించే వారికి యూనిట్ 55 పైసల చొప్పున పెంచనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిగ్రీ ఇక నాలుగేళ్లు..!

**కృష్ణా వర్సిటీలో 2022-23 విద్యా సంవత్సరం నుంచే అమలు**

**ఆంగ్ల మాధ్యమంలో బోధన**

**బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన వర్సిటీ సెనేట్**




మచిలీపట్నం: కృష్ణా యూనివర్సిటీ అనుబంధ కాలేజీల్లో డిగ్రీ కోర్సు ఇకపై నాలుగేళ్లు ఉండనుంది. 2022-23 విద్యా సంవత్సరం నుంచే దీనిని ప్రారంభించేలా వర్సిటీ అకడమిక్ సెనేట్ కీలక నిర్ణయం తీసుకుంది. వర్సిటీ సమావేశ మందిరంలో మంగళవారం అకడమిక్ సెనేట్ సమావేశమైంది. వైస్ చాన్సలర్ కేబీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. రామిరెడ్డి, **(మిగతా 2లో..)**

## పెట్రోలు ధరల పెంపు మోదీ రోజువారీ కార్యక్రమం : రాహుల్ గాంధీ




న్యూఢిల్లీ : పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతుండటంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రోజువారీ చేసే పనుల్లో ఈ ధరల పెంపకం ఓ భాగంగా మారిపోయిందని మండిపడ్డారు. RozSubahKiBaat అనే హ్యాష్‌ట్యాగ్‌తో బుధవారం ఆయన ఓ ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ట్వీట్‌లో, "ప్రధాన మంత్రి రోజువారీ పనుల జాబితా - పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల్లో పెరుగుదల ఎంత? ప్రజల ఖర్చులపై చర్చను ఎలా ఆపాలి? యువతకు ఉద్యోగాల కల్పనపై పగటి కలలను ఏవిధంగా చూపించాలి? ఏ ప్రభుత్వ రంగ కంపెనీని అమ్మేయాలి? రైతులను మరింత నిస్సహాయులుగా చేయడం ఎలా?" అని పేర్కొన్నారు. బుధవారం పెట్రోలు, డీజిల్ ధరలు లీటరుకు 80 పైసలు చొప్పున పెరిగాయి. గడచిన తొమ్మిది రోజుల్లో ఈ ధరల పెరుగుదల లీటరుకు రూ. 5.60కి చేరింది.

## ప్రధాని మోదీని కలిసిన వైఎస్సార్‌సీపీ ఎంపీలు




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీని వైఎస్సార్‌సీపీ ఎంపీలు బుధవారం కలిశారు. బీసీ జనగణన జరపాలని ప్రధానికి ఎంపీలు సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, అయోధ్య రామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ, బీసీ జనగణన చేయాలని.. విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నా చట్టసభలో తగిన ప్రాతినిధ్యం లేదన్నారు. ఓబీసీల అభివృద్ధికి, ప్లానింగ్ కోసం ఖచ్చితమైన బీసీ జనాభా లెక్కలు అవసరమన్నారు. పార్లమెంట్, శాసనసభ, న్యాయ వ్యవస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

# కేజ్రీవాల్ నివాసం వద్ద బీజేపీ నిరసన



న్యూఢిల్లీ : 'కశ్మీర్ ఫైల్స్' ఓ బూటకపు సినిమా అని వ్యాఖ్యానించిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు బీజేపీ నుంచి నిరసన సెగ తగిలింది. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు బుధవారం ఐపీ కళాశాల నుంచి కేజ్రీవాల్ నివాసం వరకు ప్రదర్శన నిర్వహించారు. కేజ్రీవాల్ నివాసం వద్ద బీజేపీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారని ఆమ్ ఆద్మీ పార్టీ ఓ ట్వీట్‌లో ఆరోపించింది. కేజ్రీవాల్ నివాసంపై బీజేపీ దాడి చేసినట్లు తెలిపింది. సెక్యూరిటీ బ్యారియర్స్, సీసీటీవీలు, కెమెరాలు, ఇంటి ముందు ద్వారాన్ని విరగ్గొట్టారని తెలిపింది. బీజేపీకి చెందిన ఢిల్లీ పోలీసుల సంపూర్ణ సహకారంతో ఈ విధ్వంసం సృష్టించారని ఆరోపించింది. **(మిగతా 2లో..)**



# జిల్లాల పునర్విభజనకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని ఎప్పటికప్పుడు సరిచూసుకోవడానికి ఒక చెక్‌లిస్టు కూడా తయారుచేశామని తెలిపిన అధికారులు.
కొత్త జిల్లాలకు సంబంధించి నూతన వెబ్‌సైట్లు, కొత్త యంత్రాంగాలు ఏర్పాటవుతున్నం దున వాటికి అనుగుణంగా ప్రస్తుతం ప్రభుత్వం వినియోగిస్తున్న సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేర్పులు.. తదితర కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయని తెలిపిన అధికారులు.
అలాగే కొత్త జిల్లాల సమాచారంతో కూడిన హ్యాండ్ బుక్స్ కూడా తయారు చేసినట్టు వెల్లడించిన అధికారులు.
కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారుల కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాలను ఖరారుచేశామని తెలిపిన అధికారులు.
సాధ్యమైనంత వరకూ ప్రభుత్వ భవనాలను ఎంపిక చేశామని, లేనిచోట ప్రైవేటు భవనాలను అద్దె ప్రాతిపదికిన తీసుకున్నామని తెలిపిన అధికారులు
సీఎం ఆదేశాలు..
సుస్థిర ఆర్థిక ప్రగతికోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను కొత్త జిల్లాలతో అనుసంధానం చేయాలని సీఎం ఆదేశాలు
కొత్త జిల్లాల్లో పరిపాలనా సముదాయాల నిర్మాణాలకోసం అనువైన స్థలాల ఎంపికను పూర్తిచేయాలి
కనీసంగా 15 ఎకరాల స్థలం ఉండేలా చూసుకోవాలి
కలెక్టర్‌తోపాటు, జిల్లా పోలీసు అధికారి కార్యాలయాలన్నీ కూడా ఒకే సముదాయంలో ఉండేలా చూసుకోవాలి
అంతేకాకుండా వీరి క్యాంపు కార్యాలయాలు కూడా అదే ప్రాంగణంలో ఉండేలా తగిన ప్లాన్‌ను ఎంపిక చేసుకోవాలి
ఈ భవనాలకోసం మంచి డిజైన్లను ఎంపిక చేసుకోవాలి
పదికాలాలు గుర్తుండేలా భవనాల నిర్మాణం ఉండాలి
ప్రస్తుతం అద్దె భవనాలు తీసుకున్న జిల్లాల్లో.. కొత్త భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి: అధికారులకు స్పష్టం చేసిన సీఎం
ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, డీజీపీ కే వి రాజేంద్ర నాథ్ రెడ్డి, సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, జీఏడీ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఐటీ ముఖ్యకార్యదర్శి జి జయలక్ష్మి, ప్లానింగ్ సెక్రటరీ వి విజయకుమార్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

అనంతపురం : వంటగ్యాసు, పెట్రోలు, డీజిల్, నిత్యావసర సరుకులు పెంచి కేంద్ర ప్రభుత్వం, విద్యుత్ చార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను, భవన నిర్మాణ సామాగ్రి పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి అనిఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాయం. సురేష్ బాబు, ఉపాధ్యక్షులు పి నవీన్ కుమార్, కోశాధికారి బి నాగేంద్ర ప్రసాద్ తదితరులు విలేఖరుల సమావేశంలో తీవ్ర నిరసన తెలియచేసారు. వంట గ్యాస్ ధర యాభై రూపాయలు, పెట్రోల్ డీజిల్ పై ఏడు రూపాయలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరచడం లో ఎక్కడా తగ్గేదేలేఅని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతూ తమ క్రూరత్వాన్ని చాటుకుంటున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. గత పది రోజుల్లో తొమ్మిది రోజులు వరుస పెరుగుదలతో ఇంధన ధరలు ఈరోజు మళ్లీ పైకి కదిలాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాయి. దీంతో వాహనదారులు ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పుకోవచ్చు.ఏపీ గుంటూరు అమరావతిలో కూడా పెట్రోల్ ధర 88 పైసలు పైకి చేరింది. దీంతో లీటరు పెట్రోల్ రేటు రూ. 160.38కు ఎగసింది. డీజిల్ ధర లీటరుకు 84 పైసలు పెరుగుదలతో రూ. 101.44కు ఎగసింది. ఈ పెరుగుదల పై కేవలం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు, టిఆర్ఎస్ మినహాఎవరూ పెద్దగా నిరసన తెలియచేసినట్లు లేదు. తెలుగుదేశం, వైఎస్ఆర్, జనసేన ఏలాంటి నిరసనలకు కనీసం పత్రిక ప్రకటనలకుకూడా నోచుకోవడం లేదు. జె బ్రాండ్లు, కల్తీ మద్యం పై చేస్తున్న పోరులో కనీసం పదోవంతు నిత్యావసర సరుకుల ధరల పెంపు అలాగే వంటగ్యాస్, పెట్రోల్ డీజిల్ పై నిరసనలు తెలియచేస్తేకొద్దికాలం ప్రజలలోఉండే అవకాశం ఉంది.అసలే కరోనా కష్టాలు, ఇంటి పన్ను, చెత్త పన్నుల పెంపుదలతో ప్రజానీకం సతమతమవుతున్నారు. ఇప్పుడు విద్యుత్ చార్జీలను భారీగా పెంచి జగన్ సర్కార్ షాక్ ఇవ్వటం దుర్మార్గం. కేటగిరీలను రద్దుచేసి, 13 స్లాబ్ లను 6 స్లాబ్ లకు కుదించి, కరెంట్ చార్జీలను విపరీతంగా పెంచారు.

పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాలపై విద్యుత్ ఛార్జీల గుదిబండ మోపడం అన్యాయం. వైసీపీ ప్రభుత్వం పదేపదే పన్నులు, ధరల భారాలను ప్రజలపై మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోని విధంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలి కొనసాగుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక రంగం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. గంగవరం పోర్టు అదానీ కంపెనీ కి అప్పగించింది. ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని అధిక చార్జీలు అదానీ కంపెనీతో కుదుర్చుకున్నది. ఉద్యోగులకు పిఆర్సి అమలులో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా మొండివైఖరి ప్రదర్శించింది. సిపిఎస్ రద్దు హామీని తుంగలో తొక్కింది. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, కార్మిక వర్గానికి వ్యతిరేకమైన విధానాల అవలంభిస్తోంది.

## పల్నాడు జిల్లాకు జాషువా జిల్లాగా నామకరణం చేయాలి : ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ మార్చి 30(ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కు జాషువా జిల్లాగా నామకరణం చేయాలనీ ఆయన అన్నారు అది నియోజకవర్గం లోని ప్రజలందరి ఆకాంక్ష అని అన్నారు. చట్ట సభలో కూడా నేను ప్రస్థావించడం జరిగిందని అలాంటి అవకాశం కల్పించమని కోరడం జరిగిందని మాట్లాడారు. చిన్న నుండి పెద్దలందరికి ఆయనకు అభిమానులే అని అన్నారు. 11 వ తేదీ నా దాచేపల్లి లో జరిగే జాషువా విగ్రహావిష్కరణకు నియోజకవర్గ ప్రజలందరూ తరలి రావాలని కోరారు. కాసు మహేష్ రెడ్డి కి, జంగా కృష్ణ మూర్తికి అభినందలు తెలియచేసారు.రైతు ని చెప్పుతో కొడతానని అని నేను అన్నానని ఆంజనేయులు ప్రచారం చేస్తున్నారు. అలా నేను మాట్లాడినట్లు సాక్ష్యం ఏమైనా ఉంటే ఆ వీడియో చూపించాలని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలో నిన్ను చెప్పుతో కొట్టిస్తా అని అంటున్నావు. కానీ ఇప్పుడు మేము అధికారం లోనే వున్నాము మరి మేము ఏమి చేయాలి నిన్ను అని దుయ్యబట్టారు. కార్యకర్తల మీటింగ్ లలో నన్ను తిడితే ఆయనకి ఉత్సాహం అనుకుంటా అందుకే నన్ను తిడుతున్నాడు.చెప్పుతో కొట్టిస్తా అని అనడం అది ఎంత వరకు సమంజసమో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు. ఆంజనేయులు నువ్వు భాషని మార్చుకోవాలి అని హెచ్చరించారు. వైస్సార్సీపీ లో ఎక్కడ కూడా బెదిరించడాలు బ్లాక్ మెయిల్ చేయటం అలాంటివి ఎక్కడ కూడా కనబడవని అన్నారు. జన్మభూమి కమిటీ నంబర్లను పెట్టి మీరు దోచుకున్నారు కానీ మేము నవరాత్నలను పెట్టి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందిస్తున్నాం అని ఆయన అన్నారు. ఒక కమ్యూనిటీ ఆధారం చేసుకొని ఒక గ్రూప్ గా చేర్చి రెచ్చగొడుతున్నావు అని అన్నారు. అదే కమ్యూనిటీ వాళ్ళమే మేము కూడా మా పార్టీ లో ను ఆ కమ్యూనిటీ వాళ్ళమే వున్నాము. నీకు ఉండేది నీకు ఉంటే నాకు ఉండేది నాకు వుంది అని అన్నారు. మీ ఊరి నుండి మా వూరికెంత దూరమో మా ఊరి నుండి మీ ఊరికి అంతే దూరమని ఏద్దేవా చేసారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇమ్రాన్ రాజీనామా!


ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధాని పదవికి ఇమ్రాన్ ఖాన్ రాజీనామా చేయనున్నారు. ప్రస్తుతం ఆయన తన కేబినెట్ మంత్రులతో సమావేశమౌతున్నారు. సాయంత్రం ఐదు గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించాక రాజీనామా చేస్తారని భావిస్తున్నారు. విశ్వాస పరీక్షకు ముందే ఇమ్రాన్ రాజీనామా చేస్తారని ఆయన పార్టీ వర్గాలు తెలిపాయి. ఇమ్రాన్ ఖాన్‌పై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 31న చర్చ జరగనుంది. వచ్చే నెల మూడున ఓటింగ్ జరగనుంది. తనపై అవిశ్వాస తీర్మానం విదేశీ కుట్ర అని ఇమ్రాన్ ఆరోపిస్తున్నారు. 342 మంది సభ్యులున్న పాక్ నేషనల్ అసెంబ్లీలో ఇమ్రాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ పీటీఐకి 155 మంది సభ్యులున్నారు. పీఎంఎల్ క్యూ సహా ఇతరుల మద్దతుతో ఆయనకు మద్దతిస్తున్న వారి సంఖ్య 164కు చేరింది. వాస్తవానికి మ్యాజిక్ నెంబర్ 172. ప్రతిపక్ష పీఎంఎల్ఎన్‌కు 84, పీపీపీ 56, ఎంఎంఏకు 15 మంది, ఇతరులు 22 మంది ఉన్నారు. వీరందరి బలం 177. మ్యాజిక్ నెంబర్‌ను మించి ప్రతిపక్షాల వద్ద బలముంది. దీంతో విశ్వాస పరీక్ష కంటే ముందే ఇమ్రాన్ రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతోంది.

## పార్స్ కడప పార్లమెంట్ కళాకారుల సంఘం అధ్యక్షులు గా షేక్ షరీఫ్ బాషా నియామకం

మార్చి, 30 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) కడప పార్లమెంట్ కళాకారుల సంఘం అధ్యక్షులు గా షేక్ షరీఫ్ బాషా నియమితులయ్యారు. ఈ మేరకు కడప పార్లమెంట్ కళాకారుల సంఘం అధ్యక్షులు గా షేక్ షరీఫ్ బాషా ను జాకట విజయ్ శేఖర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. షేక్ షరీఫ్ బాషా పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.




## భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం



తిరుపతి, మార్చి 30, : రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఎండలు క్రమంగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ కూడా రోజురోజుకూ పెరుగుతోంది. ఆదివారం రాష్ట్ర గ్రిడ్ డిమాండ్ 230.68 మిలియన్ యూనిట్ల(ఎంయు)కు చేరుకుంది. రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి 120 ఎంయు, కేంద్ర సంస్థల నుంచి 40–45 ఎంయు వరకు విద్యుత్ అందుబాటులో ఉంది. సుమారు 65 ఎంయుల వరకు డిస్కంలు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నాయి. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని, 240–250ఎంయు వరకు చేరుకోవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం పీక్ డిమాండ్‌లో యూనిట్ ధర రూ. 20లతో డిస్కంలు కొనుగోలు చేస్తున్నాయి. సరాసరి రోజుకు యూనిట్ రూ. 12.01లతో కొంటున్నాయి. డిమాండ్‌కు తగ్గ సరఫరాను డిస్కంలు అందిస్తాయా లేదా అనే అనుమానం నెలకొంది. ఇప్పుడే డిమాండ్‌కు తగ్గ సరఫరాను అందించలేక సౌత్ రీజియన్ గ్రిడ్ నుంచి విద్యుత్‌ను తీసుకుంటున్నాయి. ఈ అంశంపై పవర్ సిస్టం ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటేడ్ (పోస్కో) ట్రాన్స్‌కోకు లేఖలు రాస్తుంది. తీసుకోవాల్సిన దానికంటే అధికంగా తీసుకోవడం వల్ల గ్రిడ్ ఫ్రీక్వెన్సీకి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. గ్రిడ్ ఫ్రీక్వెన్సీ 49.9 హెడ్జ్ కంటే తగ్గకుండా, 50.05 హెడ్జ్‌కు పెరగకుండా ఉండాలి. ఈ నెల 22న 900 మెగావాట్ల(ఎంవి) విద్యుత్‌ను ఎపి డిస్కంలు గ్రిడ్ నుంచి తీసుకున్నట్లు ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్‌కు పోస్కో ఈ నెల 23న లేఖ రాసింది. అధికంగా విద్యుత్ తీసుకోవడం వల్ల ఫ్రీక్వెన్సీ 49.5కు పడిపోయి గ్రిడ్ ప్రమాదంలోకి వెళ్లిందని పేర్కొంది. బొగ్గు కొరత వల్ల హిందూజ పవర్ కార్పొరేషన్ యూనిట్–2 నుంచి 520 ఎంవి, బాయిలర్ ట్యూబ్ లీకేజ్ వల్ల విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్–1 నుంచి 210 ఎంవి తీసుకున్నట్లు వివరించింది. మరో 210 రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్–3 నుంచి 210 ఎంవి మొత్తంగా 940 ఎంవి విద్యుత్ డిస్కంలు తీసుకున్నాయి. మరోసారి గ్రిడ్ నుంచి అధిక విద్యుత్‌ను తీసుకోకుండా చూసుకోవాలని హెచ్చరించింది. ఏప్రిల్‌లో సౌత్ రీజియన్ గ్రిడ్ డిమాండ్ పీక్ సమయంలో రికార్డు స్థాయి 62,400 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌ను కచ్చితంగా అంచనా వేసి థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూసుకోవాలని పోస్కో ట్రాన్స్‌కోకు సూచించింది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరగడంతో డిస్కంలు అక్కడక్కడ కోతలు విధిస్తున్నాయి. ఈ నెల 22న డిమాండ్ 220.37 ఎంయుకు చేరుకోగా, అందులో 5.16 ఎంయల విద్యుత్‌ను డిస్కంలు కోత విధించాయి.

## కరెంటు చార్జీలు తగ్గించాలని సిపిఎం ప్రదర్శన



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మార్చి30: పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గన్నవరం లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రదర్శన జరిపారు. జాతీయ రహదారిపై ప్లకార్డులు జెండాలు చేతబూని ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ లో జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహరావు మాట్లాడుతూ ప్రజల పై భారాలు వేయడం దారుణం అన్నారు. కరెంట్ బిల్లు ల పేరు తో పింఛన్లు కోతలు పెట్టారని కొత్తగా పెంచిన విద్యుత్ బిల్లులతో మరింత మంది కి పథకాలు పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లు లను వెనక్కి తీసుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. విద్యుత్ బిల్లులు పెంపు నకిలీ పత్రాలను దగ్ధం చేశారు. పార్టీ నాయకులు కె.వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు, సర్ధార్, ఉదయ్, ఏసుదాసు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ నివాసం వద్ద బీజేపీ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

ఇదంతా కశ్మీరు పండిట్లకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసినందుకా? అని ప్రశ్నించింది. కొద్ది రోజుల క్రితం కేజ్రీవాల్ ఢిల్లీ శాసన సభలో మాట్లాడుతూ, కశ్మీర్ ఫైల్స్ సినిమా ఓ బూటకపు సినిమా అని ఆరోపించారు. ఈ సినిమాకు పన్నులను మినహాయించాలని బీజేపీ డిమాండ్ చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సినిమాను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయాలని దర్శకుడు వివేక్ అగ్నిహోత్రిని బీజేపీ కోరాలన్నారు. యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తే ఈ సినిమా అందరికీ ఉచితంగా అందుతుందన్నారు. కశ్మీర్ ఫైల్స్ వంటి బూటకపు చిత్రాన్ని ప్రచారం చేయడం మానుకోవాలని బీజేపీ నేతలను కోరారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలను బీజేపీ నేతలు తీవ్రంగా ఖండించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఓ ట్వీట్‌లో కేజ్రీవాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక బాలీవుడ్ సినిమాలకు పన్నులను మినహాయించిందని, కశ్మీరు హిందువుల మారణకాండను వెలుగులోకి తీసుకొచ్చిన చిత్రాన్ని కేజ్రీవాల్ ఎగతాళి చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఇచ్చిన ట్వీట్‌లో, కేజ్రీవాల్ వ్యాఖ్యలతో తనకు నోట మాట రావడం లేదన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బుధవారం మాట్లాడుతూ, 'కశ్మీర్ ఫైల్స్' సినిమాకు పన్ను రాయితీని ఇవ్వడానికి నిరాకరించడం మాత్రమే కాకుండా, కశ్మీరులో హిందువుల ఊచకోతను కేజ్రీవాల్ ఎగతాళి చేస్తున్నారని ఆరోపించారు. దీంతో తాను ఎవరివైపు ఉన్నారో ఆయన స్పష్టం చేశారన్నారు. ఆయన ఉగ్రవాదులవైపు ఉన్నారన్నారు. ఈ అమానుష క్రూరత్వానికి ఆయన రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు.

## డిగ్రీ ఇక నాలుగేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సీడీసీ డీన్ సుందరకృష్ణ పాటు కమిటీలో 32 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. 2021–22 సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలను సభ్యుల ముందు ఉంచారు. అదే విధంగా 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ కార్యకలాపాలు, తదితర 50 అంశాలపై చర్చించి, సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. విద్యా పరంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నూతన విద్యా పాలసీకి అనుగుణంగా యూనివర్సిటీ అనుబంధ కాలేజీలన్నింటిలోనూ నాలుగేళ్ల డిగ్రీ కోర్సు అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మూడు ఏళ్లు పూర్తయ్యాక పదినెలల ఇంటర్న్‌షిప్ ఉండేలా సిలబస్‌ను రూపొందించనున్నారు. దీనిని 2022–23 విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయించారు. డిగ్రీ కోర్సులన్నీ ఇంగ్లిష్ మీడియంలో బోధన, పరీక్షల నిర్వహణకు నిర్ణయించారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిలో పరీక్షల నిర్వహణలకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాలని నిర్ణయించారు. కాలేజీల్లో నాణ్యమైన విద్యాబోధన చేపట్టేలా అన్ని చర్యలు తీసుకునేలా పర్యవేక్షణ పెంచ నున్నారు. నాలుగేళ్ల డిగ్రీతో బయటకు వచ్చే ప్రతి విద్యార్థి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తప్పనిసరిగా పొందేలా బోధనకు ప్రాధాన్యం ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సెనేట్ సభ్యులు సూచించారు. అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ జయశంకర్ ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించగా, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. రామిరెడ్డి సెనేట్ అజెండా, వర్సిటీలో నూతన విద్యా విధానం అమలు తీసుకుంటున్న చర్యలపై వివరించారు.

## దేవినేని ఉమా అరెస్ట్



కృష్ణా: మాజీమంత్రి దేవినేని ఉమాను పోలీసులు అరెస్ట్ చేశారు. మైలవరాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలంటూ.. రోడ్డుపై ఉమా బైఠాయించారు. దీంతో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమా అరెస్ట్‌ను టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పోలీసులు, టీడీపీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. టీడీపీ నేతలను పోలీసులు చితకబాదారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. వర్చువల్‌గా సమావేశమై 26 జిల్లాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో 26 జిల్లాల్లో 70 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తారు. ఏపీలో కొత్తగా 22 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారు. కుప్పం, పలాస, బొబ్బిలి, చీపురుపల్లి, భీమిలి, కొత్తపేట, భీమవరం, ఉయ్యూరు, తిరువూరు, నందిగామలను రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేశారు. అలాగే బాపట్ల, చీరాల, సత్తెనపల్లి, ఆత్మకూరు, డోన్, గుంతకల్, ధర్మవరం, పుట్టపర్తి, రాయచోటి, పలమనేరు, నగరి, శ్రీకాళహస్తిలను రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది.

## చింతలూరు జాతరకు ఇద్దరు సీఐలు 11మంది ఎస్సైలతో పాటు 282 మంది పోలీసులతో భారీ బందోబస్తు



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవం చంటిపిల్లల చల్లనితల్లి తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు మండలం చింతలూరులో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర తీర్థం సందర్భంగా రామచంద్రాపురం డీఎస్పీ బాలచంద్రారెడ్డి సారధ్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మండపేట రూరల్ సీఐ శివగణేష్ ఎస్సై శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 31వ తేదీనుండి నెల రోజుల పాటు జరిగే అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 2 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇద్దరు సీఐలు, పదకొండు మంది ఎస్సైలు, 53 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, 116 మంది పోలీసులు 20 మంది మహిళా పోలీసులు, 74 మంది హోంగార్డులు మొత్తం 282మంది పోలీస్ రక్షణలో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నట్లు వారు వెల్లడించారు. అలాగే జాతర తీర్థం సందర్భంగా ఎవరైన ఆకతాయిలు అల్లర్లకు, ర్యాగింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వెల్లడించారు. దీనికి సంబంధించి బుధవారం చింతలూరు గ్రామంతో పాటు ఆలయ చుట్టూప్రక్కల పర్యవేక్షించారు.

## తహసీల్దార్ వాడాల వీరయ్య భూ బాగోతంపై జేసీ విచారణ



మార్కాపురం మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి. ఇటీవల దారుణహత్య గురైన జిల్లాలోని ఎర్రగొండ పాలెంనకు రియల్ ఎస్టేట్ వ్యాపారి అచ్యుత ఆది నారాయణ హత్యకు ఎర్రగొండపాలెంలోని భూమి వివాదం ఒక కారణం అయిన నేపథ్యంలో ఈ ఎర్రగొండపాలెం భూ వివాదంలో ఎర్రగొండపాలెం తహశీల్దార్ వాడల వీరయ్య పాత్ర ఉన్నదంటూ ఈ వివాదంపై విచారణ చేపట్టాలంటూ మృతుడు ఆదినారాయణ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ మార్కాపురంలోని ఆర్డీవో కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఆర్డీవో లక్ష్మీ శివజ్యోతి కూడా పాల్గొన్నారు. అయితే తహశీల్దార్ వీరయ్యపై ఎర్రగొండపాలెం మండల వ్యాప్తంగా వీరయ్య బాధితులు అధికసంఖ్యలో మార్కాపురంలోని రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంనకు తరలివచ్చి మరీ ఫిర్యాదు చేయడం విశేషం. ఈ సందర్భంగా తమకు చేసిన అన్యాయాలపై జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ఉప్పాల రావమ్మ ఉత్తరక్రియలకు హాజరైన మాలే పాటి



కావలి మార్చి 30 ప్రజాపాలన ప్రతినిది :మండలంలోని అన్నగారి పాలెం పంచాయితీ సింగిరి గిరి పాలెం గ్రామానికి చెందిన ఉప్పాల రావమ్మ ఉత్తర క్రియలకు బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాలే పాటి సుబ్బానాయుడు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాషింగ్ మిషన్ ను బహూకరించిన పంచాయతీ కార్యదర్శి



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :పి. గన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పి. గన్నవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవివికె కుమార్ వాషింగ్ మిషన్ ను బహుకరించారు. ఈ మేరకు ఈ వాషింగ్ మిషన్ ను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు చేతుల మీదుగా ఆసుపత్రి వైద్యాధికారులకు అందించారు. ఈ మేరకు వాషింగ్ మిషన్ ను అందించిన పంచాయతీ కార్యదర్శి కుమార్ ను ఎమ్మెల్యే చిట్టిబాబు, ఎంపీడీవో కుమార్, ఆసుపత్రి సూపరిండెంట్ అప్పారి సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

## వసంత నవరాత్రి ఉత్సవములు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:పవిత్ర గోదావరి నదీ తీరాన కొలువై.. భక్తుల కొంగు బంగారంగా. కోరిన కోర్కెలు తీర్చి అనన్య భక్త జనులకు ఇలవేల్పుగా పూజలందుకుంటున్న.. రెడ్డిల పేట కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవములు ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు గణపతి హోమం, దేవత అవాహణం, పంచాంగ శ్రవణం, నవగ్రహ హోమాలు, నక్షత్ర హోమాలు, కాలదేవత హోమాలు, కుంకుమ పూజలు ఈ వసంత నవరాత్రుల తొమిది రోజులు కల్లూరి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో జరగనున్నాయి. కావున యవన్మంది భక్తులు విచ్చేసి అమ్మవారి కరుణ కటాక్షాలకు పాత్రులు కావాలని రెడ్డిల పేట కనకదుర్గా అమ్మవారి దేవస్థానం అలయకమిటి నిర్వాహకులు తెలిపారు.

## భారీ మొత్తంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం



గిద్దలూరు మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి. నిషేధిత పొగాకు ఉత్పత్తులపై జిల్లాలోని పోలీసు అధికారులు నిఘాపెట్టి, అనునిత్యం పర్యవేక్షిస్తున్నా జిల్లాలో ఏదో ఒకచోట ఈ నిషేధిత పొగాకు ఉత్పత్తులు ఏదో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా ప్రకాశంజిల్లా గిద్దలూరు మండలం క్రిష్టంశెట్టిపల్లి గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఓ మినీ వ్యాన్లో తరలిస్తున్న తొమ్మిది లక్షల రూపాయల విలువచేసే నిషేధిత పొగాకు సీఐ ఫిరోజ్, ఎస్సై బ్రహ్మనాయుడు పట్టుకున్నారు. పట్టుకున్న ఈ నిషేధిత పొగాకు ఉత్పత్తులను గిద్దలూరు పోలీసు స్టేషనుకు తరలించారు. మినీ వ్యానును సీజ్ చేయడంతో పాటు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. గిద్దలూరు ప్రాంతంలో ఇంత భారీ మొత్తంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుపట్టడం ఇటీవల ఇదే ప్రథమం అని గిద్దలూరు సీఐ ఫిరోజ్, ఎస్సై బ్రహ్మనాయుడు మీడియాకు తెలిపారు. ఈ రాకెట్ వెనుక ఎంతటి వారైనా ఉన్న సరే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ ఫిరోజ్, ఎస్సై బ్రహ్మ నాయుడు తెలిపారు.

## నీటికోసం వసతి గృహ విద్యార్థినిలు విల విల



పొదిలి మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం విద్యాభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమం కోసం వేలకోట్ల రూపాయల నిధులు ఖర్చుచేస్తున్నా రాష్ట్రంలోని ఏదో ఒకచోట విద్యా వసతి గృహాల్లో సమస్యలు తిష్టవేస్తూనే ఉన్నాయి. సంభదిత అధికారులు విద్యా వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించడంలో దృష్టి సారించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేస్తున్నాయి. ప్రస్తుతం ఇదే పరిస్థితి జిల్లాలోని పొదిలి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో కూడా నెలకొంది. అటు త్రాగడానికి నీరు లేక ఇటు వాడుకోవడానికి నీరు లేక ఈ వసతి గృహంలోని విద్యార్థినిలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ హాస్టల్లోని బోర్లు కొన్నేళ్ల క్రితం పాడయిపోయినా ఇప్పటికీ వాటికి మరమ్మతులు చేసేందుకు అధికారులు దృష్టి సారించకపోవడంతో నీటికోసం విద్యార్థినులు పడుతున్న బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. దీంతో డబ్బులు పెట్టి మంచినీటిని కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని వసతి గృహం మొత్తం మీద మంచి నీటికోసం నెలకు షుమారు అయిదువేల రూపాయలపైనే ఖర్చు అవుతుందని విద్యార్థినిలు వాపోతున్నారు. దీంతో హాస్టల్లోని విద్యార్థినిలు మంచినీటి కోసం పడుతున్న బాధలు చూడలేక హాస్టల్ వార్డెన్ తన సొంత డబ్బుతో నీటిని కొనుగోలు చేసి విద్యార్థినిలు ఎటువంటి నీటి సమస్య లేకుండా చూస్తున్నారు. తాము నీటికోసం పడుతున్న అవస్థల విషయమై అధికారులు, నాయకులు స్పందించి హాస్టల్లో ఉన్న బోర్లు మరమ్మత్తులు చేయించి త్రాగునీరు మరియు వాడుకునేందుకు నీటిని అందించాలని విద్యార్థినిలు కోరుతున్నారు. ఇకనైనా సంభదిత అధికారులు తమ వసతి గృహంలో తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను వెంటనే తీర్చాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

# చెత్తను వేరు చేద్దాం.. పునర్వినియోగిద్దాం..

**వ్యర్థాలతో ప్రమాదపు అంచున ప్రజారోగ్యం**

**30 వ వార్డులో డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమంలో.. శాసనసభ్యులు అంబటి**



సత్తెనపల్లి: ప్రజాపాలన :ప్రతి గృహిణికి రెండు చెత్త బట్టలు ఎందుకు ఇస్తున్నారు..? తడి పొడి చెత్తను ఎందుకు వేరు చేయమంటున్నారు..? వేరు చేసిన వాటిని ఎక్కడ వేస్తున్నారు.? ఏం చేస్తున్నారు.. అనే ప్రశ్నలకు సమాధానం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు.బుధవారం 30 వ వార్డు ఇంచార్జ్ లిఉల్లంగుల విజయలక్ష్మి ప్రసాద్ బాబులలి ఆధ్వర్యంలో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ సహజ వనరుల సంరక్షణ.. వ్యర్థాల నిర్వహణ తోనే సాధ్యమనన్నారు. చెత్త సమస్య ప్రపంచాన్ని పట్టిపీడిస్తుందన్నారు. వ్యర్థాలను క్రమ పద్ధతిలో నిర్వహణ, పునర్వినియోగం చేయకపోతే భవిష్యత్తులో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన తర్వాత పంపిణీ చేయాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు.మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ పారిశుద్ధ్యం, స్వచ్ఛత, వ్యర్థాల పునర్వినియోగం పై శాసన సభ్యులు వారి స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఏకైక నియోజకవర్గం మనదేనన్నారు. శాసన సభ్యులు వారి ఆలోచనల మేరకు వీటిని అందిస్తున్నామని వివరించారు. అనంతరం స్థానిక మహిళలకు రెండు రకాల బెస్ట్ బిన్ లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు ,నాయకులు, వాలంటిర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## కొత్త రెవెన్యూ డివిజన్ ను కొత్తపేట లో ఏర్పాటు చేయాలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట (ప్రజా పాలన ప్రతినిధి) :కోనస ీమలో కొత్తగా ఏర్పాటు చేయ తలపెట్టిన రెవెన్యూ డివిజనును కొత్తపేటలో ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తపేట గ్రామ పంచాయతీ లో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపూర్వపు తాలూకా కేంద్రం కొత్తపేటలో సబ్ డివిజను కార్యాలయాలు ఉన్నాయని తాలూకా ఆసుపత్రి, సబ్ కోర్టు, మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు, 132 కేవీ సబ్ స్టేషన్, ట్రజరీ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఎక్సయిజు కార్యాలయం, సబ్ పోస్టాఫీసు, ఇరిగేషన్ తదితర కార్యాలయాలు కొత్తపేటలో ఉన్నాయని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడానికి అనువైన వసతులు కొత్తపేటలో ఉన్నాయని మీడియా సమావేశం లో ఆయన అభిప్రాయపడ్డారు.కొత్తపేట కేంద్రంగా రెవెన్యూ డివిజను ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది,. పరిపాలనా సౌలభ్యంతో పాటు సిబ్బంది వసతికి అనువైన పరిస్థితులు కొత్తపేటలో ఉన్నాయని కనుక కొత్తపేట కేంద్రంగా రెవిన్యూ డివిజను ఏర్పాటు చేయాని డిమాండ్ చేశారు.రావులపాలెం కేంద్రంగా నైనా కొత్తపేట నియోజకవర్గం పరిధిలో రెవెన్యూ డివిజను ఏర్పాటు చేయాలని కోరుతున్నామని ఈ సందర్భం గా బండారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు, ముత్యాల బాబ్జి, పెనుమళ్ళ అన్నవరం, ఇళ్ల మారుతి ప్రసాద్, అన్యం మునేశ్వర, చోడపనిడి బాబు, ఎలిశెట్టి ప్రభాకర్, ముత్యాల చిన్న స్వామి , తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 570 మంది విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ అందజేత



హైదరాబాద్ : ప్రజా పాలన ప్రతినిధి: బుధవారం నాడు న్యూ నల్లకుంట,అంబర్ పెట్, ముషీరా బాద్ లోని ప్రభుత్వ పాఠశాల లో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినులకీ సానిటరీ నాప్కిన్స్ ను,సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి అందచేశారు. పీరియడ్స్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఎటువంటి ఆహారం తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. సానిటరీ నాప్కిన్స్ ను లలిత జొన్నలగడ్డ స్పాన్సర్ చేసారని వీటిని 570 మంది విద్యార్థినులకు అందచేసినట్లు సంధ్యారాణి తెలియచేశారు.,పాఠశాల మరియు కళాశాల యాజమాన్యం ఎంతో సహకారాన్ని అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బలక్ష్మి, ఉష,సునీత,మధుశాలిని పాల్గొన్నారు.

## బెట్టింగ్, నాటుసారాల పై ప్రత్యేక ద్రుష్టి

**కారంపూడి ఎస్ఐ వి. బాలకృష్ణ**



కారంపూడి...మార్చ్30..ప్రజాపాలన... ప్రతినిధి : అసాంఘిక కార్యకలపాలపై జిల్లా రూరల్ ఎస్పి విశాల్ గున్ని ఆదేశాల మేరకు కారంపూడి పోలీసులు ఉక్కుపాదం మొపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఐపిఎల్ క్రికెట్ జరుగుతున్నందున బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అయన హేచ్చరించారు. బెట్టింగ్, నాటుసారాలపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు అయన తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ఐపిఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసినయెడల పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గొప్యంగా ఉంచటం జరుగుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా నాటుసారా పై కూడా ప్రత్యేక ద్రుష్టి సారించి మండలంలో ఎవరైనా నాటుసారా అమ్మకాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అయన హేచ్చరించారు. ఐపిఎల్ బెట్టింగ్ ద్వారా నేటి యువత ఆర్థికంగా చితికిపోతారని ఎవరు కూడా బెట్టింగ్ లకు అలవాటు పడొద్దు అని ఎస్ఐ యువతకు పిలుపునిచ్చరు బెట్టింగ్, నాటుసారా ల పై ఇప్పటికే ఉన్నతఅధికారులు ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయటం జరిగిందని అయన అన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్



కంచికచర్ల మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి : కీసర మునేటి వద్ద గల మామిడి తోటలో చలమల శ్రీనివాస రావు మనువడి మొదటి పుట్టిన రోజు వేడుకలలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT ఛైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన


సంపాదకీయం

గురువారం 31, మార్చి 2022


## అది‘దురహంకార’యుద్ధంకాదు!

ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధం ‘మహా రష్యన్ దురహంకారం’ ఫలితమే అంటూ రంగనాయకమ్మ వ్యాసం రాశారు . రష్యా దురాక్రమణని నిస్సందేహంగా ఖండించాల్సిందే.. కానీ ఇది సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాల వల్ల వచ్చిన సామ్రాజ్యవాద యుద్ధం. ఈ యుద్ధాన్ని చారిత్రక, రాజకీయ వాస్తవాల దృష్టితో పరిశీలించాలి.మొదటి ప్రపంచ యుద్ధంలో సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాల్ని ఉపయోగించుకొని, లెనిన్ నేతృత్వంలోని శ్రామికవర్గాలు విప్లవ విజయం సాధించాయి. 1917 విప్లవం తర్వాత 1923 వరకూ వర్గ పోరాటం అంతర్యుద్ధ రూపంలో చెలరేగింది. అందులో ఇరు శిబిరాలకూ చెందిన 13 సామ్రాజ్యవాద దేశాలు పాల్గొని, సోవియట్ విప్లవాన్ని మొగ్గలోనే తుంచటానికి ప్రయత్నించి, విఫలమైనాయి. లెనిన్, స్టాలిన్?ల విప్లవ నేతృత్వంలో బోల్షివిక్ విజయం అది. లెనిన్ అనారోగ్యంతో 1924లో మరణించాక, అప్పటికే తిరుగులేని విప్లవనేతగా ముందుకొచ్చిన స్టాలిన్, పార్టీ నేతగా, సోవియట్ అధినేతగా ఎన్నికై 1953లో మరణం దాకా కొనసాగారు.రష్యన్ల దురహంకారంతో కాక, పరస్పర సహకారంతో 1922 చివర్లో సోవియట్ సమాఖ్య ఏర్పడింది. అందులో రష్యాతో పాటు ముఖ్య భాగస్వాములు ఉక్రెయిన్, బైలోరష్యా, జార్జియా, అజర్ బైజాన్ తదితర దేశాలు. ఆ తర్వాత మరిన్ని జాతుల కలయికతో 15 జాతీయ రిపబ్లిక్కుల సమాఖ్య (యుఎస్ఎస్ఆర్) ఏర్పడింది. కజక్, తాజిక్, కిర్గిజ్ తదితర జాతుల ముస్లింలను కూడా కలుపుకొని, దశాబ్దాలపాటు సాగిన ఈ సమాఖ్య– లోపాలెన్ని ఉన్నా– ఒక చరిత్రాత్మక ప్రయోగంగా నిలిచింది: సోవియట్ యూనియన్ రద్దు తర్వాత ఆ రిపబ్లిక్‌లు కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ (సిఐఎస్)గా రాజకీయంగా కలిసే ప్రయాణించాయి. దీని ఏర్పాటులోనూ రష్యాతో పాటు ఉక్రెయిన్, బెలారసుల కీలక పాత్ర ఉంది. రెండో ప్రపంచయుద్ధంలో నాజీల ఓటమిలో ముఖ్యపాత్ర స్టాలిన్‌దే. జాతుల స్వయం నిర్ణయాధికారాన్ని గౌరవించి, జాతులను ఐక్యంచేసి, పోరాడిన ఫలితంగా విజయం దక్కింది. ఆ యుద్ధం వెనక దురహంకారం లేదు. ఆ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన రెండు కోట్ల మందిలో ఎక్కువ మంది రష్యన్ జాతీయులే. ఆనాడైనా, ఈనాడైనా యుద్ధభూమికి దూరంగా ఉండి, ఆయుధ వ్యాపారంతో లాభపడి, అగ్రరాజ్యంగా అవతరించింది అమెరికా. ఆ దశలో రష్యా శ్రామికవర్గ రాజ్యమే కానీ, అగ్రరాజ్యం కాదు.స్టాలిన్ మరణం తర్వాత కృశ్చేవ్, ఆ తర్వాత బ్రెజ్నేవ్‌లు వచ్చి అనుసరించిన రివిజనిజం, మిలటరిజంలతో క్రమంగా రెండో అగ్రరాజ్యంగా రూపొందింది సోవియట్ యూనియన్: ఆత్మరక్షణకై ప్రారంభించిన ఆయుధీకరణ, వార్సా మిలటరీ కూటమి కాలక్రమంలో దురాక్రమణలకు సాధనాలయ్యాయి (1956లో హంగరీ, 1968లో జెకొస్లొవేకియా). అగ్రరాజ్యంగా మిలటరీకరణ క్రమంలోనే రష్యా జాతి ప్రాబల్యం, ఇతర జాతుల అధీనస్థితి ఏర్పడినాయి. ఇది ప్రధానంగా స్టాలిన్ తర్వాత వచ్చిన జబ్బు. ఇంతకూ స్టాలిన్ రష్యన్ కాదు, జార్జియన్! ఆయనలో ఎన్ని లోపాలున్నా, మావో మాటల్లో 70 శాతం ఒప్పులు (30 శాతం తప్పులు) చేసిన కమ్యూనిస్టు విప్లవ నేత. జార్జియన్ అయిన స్టాలిన్?ను ముప్పై ఏళ్ల పాటు తిరుగులేని నాయకుడిగా అంగీకరించిన సోవియట్ రష్యాని జాతి దురహంకారి అనటం, అమెరికాతో కలిపి ఒకే గాటన కట్టటం వాస్తవాలతో పొసగదు.స్టాలిన్ తర్వాత మరో మూడు దశాబ్దాల పాటు సోవియట్ నేతలై పాలించిన కృశ్చేవ్, బ్రెజ్నేవులూ రష్యన్లుకాదు. వారు ఉక్రెయిన్?లో పుట్టిపెరిగి, సోవియట్ నాయకులుగా ఎదిగారు. కృశ్చేవ్ ఉక్రెయిన్ పార్టీరిపబ్లిక్కుల నాయకుడిగా పనిచేసి, రూసిఫికేషన్‌ని వ్యతిరేకించాడు. రష్యా ఆధీనంలో ఉన్న క్రిమియాని ఈయన హయాంలోనే ఉక్రెయిన్?లో కలిపారు. పుతిన్ దాన్నే 2014లో రష్యాలో కలిపాడు. బ్రెజ్నెవ్ రష్యన్ జాతీయుడనే వారున్నా పాసుపోర్టు ప్రకారం ఆయన ఉక్రెనియన్. ఈయన హయాంలోనే అగ్రరాజ్య స్వభావం పతాకస్థాయికి చేరుకున్నది. రష్యన్ జాతి దురహంకారం ఎలాంటిదో ఏపాటిదో– స్టాలిన్, కృశ్చేవ్, బ్రెజ్నేవుల నేతృత్వాన్ని బట్టి తెలుస్తుంది. సోవియట్ జనాభాలో 70శాతం రష్యన్లు ఉండటం, యూరపులో ఉన్న రష్యా పూర్వం నుంచీ పారిశ్రామికీకరణలో ముందు ఉండటం, అగ్రరాజ్య కేంద్రంగా మాస్కో రాజధాని వీటివల్ల రష్యన్ ప్రాబల్యం, అసమానతలు ఉండేవి. 1991లో సోవియట్ యూనియన్ రద్దయి, 15 రిపబ్లిక్కులుగా విడిపోయింది. ఇరవయో శతాబ్దపు ఘోరమైన రాజకీయ విషాదంగా దాన్ని అభివర్ణించాడు పుతిన్. ఈ నిర్ణయం మంచి చెడుల పట్ల ఎన్ని అభిప్రాయాలున్నా, గుర్తించాల్సిన వాస్తవం ఒకటుంది: ఏ మాత్రం హింస లేకుండా, పరస్పర మారణకాండ లేకుండా ఇన్ని రిపబ్లిక్కులు విడిపోయాయి. ప్రపంచ చరిత్రలో ఇలాంటి సంఘటన మరొకటి లేదు. లోపాలెన్నో ఉన్నా ‘జాతుల స్వయం నిర్ణయాధికారం’ ప్రాతిపదికపై అక్కడి చరిత్రాత్మక ప్రయోగమే దానికి కారణం. దీనికి పూర్తి విరుద్ధంగా, యుగోస్లోవియా దారుణ హింసతో, అంతర్యుద్ధాలతో, సెర్బియా, బోస్నియా తదితర 6 7 రిపబ్లిక్కులుగా ఛిన్నాభిన్నమైంది. పాశ్చాత్య సామ్రాజ్యవాదుల జోక్యం, కుట్రలు దానిలో ప్రముఖ పాత్ర వహించాయి. దీనితో పోల్చినప్పుడు, శాంతియుతంగా జరిగిన సోవియట్ విభజనకు అపూర్వ విశిష్టత ఉంది. ఇందులో రష్యా దురహంకారం లేదు.నేటి ఉక్రెయిన్ యుద్ధంలో సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ప్రధానాంశం. అంతేగాని, రష్యా జాతి దురహంకారం కాదు. ప్రస్తుత సందర్భంలో ఆ వాదన వర్తించదు. సోవియట్ పతనం తర్వాత, వారి మిలటరీ సంపత్తిలో 30శాతం ఉక్రెయిన్‌కు దక్కింది. ప్రపంచ యుద్ధ సామగ్రి ఎగుమతిదార్లలో ఉక్రెయినూ ఉంది (భారతదేశానికీ ఎగుమతి చేస్తుంది). నాలుగు అణుశక్తి కేంద్రాలు, పదిహేను అణు రియాక్టర్లూ అక్కడే ఉన్నాయి. చరిత్రలో రష్యన్లకీ, ఉక్రెయన్లకీ ఆరాధ్యుడైన జాతిపిత ఒకరే (వ్లాదిమిర్, 10వ శతాబ్ది). ఆధునిక యుగంలోనూ ఆ ఇరుజాతుల వారూ నూరేళ్లు కల్సి ఉన్నారు.నేడు అగ్రరాజ్యంగా ఉన్న అమెరికాని వ్యతిరేకించాలి. అంతేగాని, ఇరుపక్షాలనూ సమానం చేసి ‘ప్రపంచ యుద్ధం తర్వాత అగ్రరాజ్యాలు’ అనీ, ‘రెండు బందిపోటు ముఠాలు’ అనీ అనటం చారిత్రక, రాజకీయ వాస్తవాలతో పొసగదు. ‘మనం వింటున్నవి, రాస్తున్నవి, చదువుతున్నవి అనేకం అమెరికా పక్షం రూపొందించి వదిలినవి. యుద్ధ వ్యతిరేకత ఒక్కటే సరిపోదు. అట్లాగే అమెరికా వ్యతిరేకతా సరిపోదు’ అన్న సీనియర్ ఎడిటర్ కె.శ్రీనివాస్ మాటలు విలువైనవి. రష్యాలో నేడు 110లక్షల మందికి ఉక్రేనియన్ బంధుత్వాలున్నాయనిబీ ఉక్రేనియన్ పౌరుల్లో గణనీయంగా (1720 శాతం) రష్యన్ జాతీయులున్నారని న్యూయార్క్ టైమ్స్ అంచనా. 15 రోజుల యుద్ధంలో 10వేల మంది రష్యన్లను చంపామనీ, 500 మంది ఉక్రేనియన్లు మరణించారని ప్రకటించిన జెలెన్ స్కీ ఇది రష్యన్ జాతి దురహంకారం సమస్య కాదని చెప్పకనే చెప్పారు.‘ఉక్రెయిన్ ముందుగా దాడి చేయనప్పుడు, రష్యాకు అత్మరక్షణ సమస్య ఏమిటి?’ అన్న రంగనాయకమ్మగారి ప్రశ్న సబబే. అపార అణు సామర్థ్యం ఉన్న ఉక్రెయిన్ అమెరికా, నాటోల వశమవటం తమ ‘మెడ మీద కత్తి’ అన్నారు పుతిన్. ఇప్పటికే ఉక్రెయిన్ పాలకవర్గాల్లో ఒక భాగం అమెరికా, నాటోల చెప్పుచేతల్లో ఉన్నాయి.

## ‘కశ్మీరీ చందమామ’పై రక్త చారికలు!




ఉన్నట్లుండి మన ఇళ్లపై కొందరు దుండగులు దాడి చేసి కాల్పులు జరిపి, విధ్వంసం సృష్టిస్తే ఎలా ఉంటుంది? ఏళ్ల తరబడి ఉంటున్న ఇళ్లు ఖాళీ చేసి భయభ్రాంతులవుతూ మరో ఊరికి శరణార్థులుగా వెళ్లి జీవించాల్సి వస్తే మన పరిస్థితి ఏమిటి? విశాలమైన ఇళ్లను వదిలిపెట్టి పరాయి ప్రాంతాలకు వెళ్లి అక్కడ ఉండడానికి చోటు దొరకక, చాలీ చాలని గదుల్లో దుర్భర జీవితం గడపాల్సి వస్తే ఏమి చేయగలం? మూడు దశాబ్దాల క్రితం కశ్మీర్ లోయలో కశ్మీరీ పండితులకు ఇదే జరిగింది. అక్కడి నుంచి కశ్మీరీ పండిత కుటుంబాలు పెద్ద ఎత్తున వలస వచ్చి జమ్ములోనూ, ఢిల్లీలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ తలదాచుకోవాల్సి వచ్చిందన్న మాట అవాస్తవం కాదు. దేశ రాజధాని ఢిల్లీలో అలాంటి వారిని చాలామందిని చూశాను. వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారు. మీకూ, నాకూ తెలిసిన రాహుల్ పండితా ఆ పాత్రికేయులలో ఒకరు.ఇవాళ దేశ వ్యాప్తంగా ‘కశ్మీరీ ఫైల్స్’ సినిమాపై చర్చ జరుగుతోంది. పెల్లుబుకిన భావోద్వేగాల మధ్య అనేకమంది ఆ సినిమాను చూస్తున్నారు. ఒకే కోణాన్ని ప్రదర్శించిన ఈ సినిమా ఇప్పుడు విడుదల కావడం వెనుక ఒక లక్ష్యం ఉన్నదని, ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయంగా ప్రయోజనం పొందాలని అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ భావిస్తోందని అనేవారు కూడా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా ఈ సినిమా అద్భుతంగా ఉన్నదని, ప్రతీ భారతీయుడు చూడాల్సిన సినిమాగా అభివర్ణించారు. బిజెపి నేతలు అనేక మంది ఆ సినిమాను ప్రజలకు ఉచితంగా చూపిస్తున్నారు. సినిమా గురించి ప్రచారం చేసుకోవడం సరే, కశ్మీరీ పండితులకు ఇప్పటికైనా న్యాయం జరుగుతుందా అన్న ప్రశ్నకు బిజెపి నేతలనుంచి జవాబు రావల్సి ఉన్నది.రాహుల్ పండితా రచించిన ‘అవర్ మూన్ హాస్ బ్లడ్ క్లాట్స్’ (మా చందమామపై నెత్తుటి మరకలున్నాయి) అన్న పుస్తకంలో కశ్మీరీ పండితులపై కొన్ని శతాబ్దాలుగా జరిగిన దారుణాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. కశ్మీర్‌లో 14వ శతాబ్దంలో ఇస్లాం ప్రవేశించకముందు విలసిల్లిన హిందూ, బౌద్ధ సంస్కృతి గురించి ఆయన క్లుప్తంగా ప్రస్తావించారు. మొగల్ సామ్రాజ్య హయాంలో దేశంలో అన్ని ప్రాంతాల్లో ప్రజల పట్ల దారుణాలు జరిగినట్లే కశ్మీర్‌లో కూడా జరిగాయి. రాహుల్ పండితా తన పుస్తకంలో సుల్తాన్ సికందర్ హయాంలో హిందువుల ఊచకోతనూ, మత మార్పిడుల ఆరంభాన్ని, అఫ్ఘాన్ పాలకుల నెత్తుటి కేళిని ఉల్లేఖించారు. అదే సమయంలో పరమత సహనంతో వ్యవహరించిన ముస్లిం పాలకుల గురించీ, హిందూ, ముస్లిం వ్యత్యాసాలకు అతీతంగా కాశ్మీరీ కవయిత్రి లల్లేశ్వరి ( 1320–92) మార్మిక కవిత్వం గురించీ, షేక్ నూరుద్దీన్ నూరానీ (1377–1438) సూఫీ కవిత్వం గురించీ పలవరించారు.ఇదంతా ఒక ఎత్తు అయితే కశ్మీర్ కల్లోలం వెనుక దేశ విభజన సమయం నుంచీ పాకిస్థాన్ ప్రమేయాన్ని కాదనలేము. పాక్ ప్రేరేపిత దురాక్రమణదారులు స్థానికుల మద్దతుతో సృష్టించిన బీభత్సం ఒక ఎత్తు అయితే, 1980వ దశకంలో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన పరిణామాల ప్రభావం కశ్మీర్‌పై పడడం మరొక ఎత్తు. భారత్‌కు వంద నెత్తుటి గాట్లు పెడతామన్న బేనజీర్ భుట్టో, జియాఉల్ హక్ విధానాలు, అఫ్ఘాన్‌లో రష్యన్ దురాక్రమణ, పాకిస్థాన్‌కు అమెరికా ఇచ్చిన మద్దతు, కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించిన ఘట్టాలను కూడా మరిచిపోలేం. వీటన్నిటి మధ్య తోటి ముస్లిం స్నేహితులే తమకు వ్యతిరేకం కావడం, పాకిస్థాన్ అనుకూల నినాదాల్ని చేయడం, ఒకప్పుడు ఇరు మతాల పండగల్ని, వివాహాల్నీ కూడా రెండు మతాల వారు కలిసి జరుపుకున్న శుభ దినాలు సమసిపోయి ఒకర్నొకరు ద్వేషించే రోజులు రావడం, ఆజాదీ నినాదాలు మిన్నంటడం, మొత్తం కశ్మీరీ సమాజమే తమను వెలివేయడం వరకు రాహల్ పండితా గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో తన సోదరుడు రవిని బస్సు నుంచి లాగి ఉగ్రవాదులు తూటాలకు బలి చేయడాన్ని కూడా ఆయన చూశారు. కళ్లముందే మొత్తం కుటుంబాన్ని కాల్చి చంపితే దాక్కుని బయటపడ్డ సునీల్‌ధర్ లాంటి వారూ ఆయనకు తెలుసు. తమ ఆడపిల్లలను మెజారిటీ వర్గం నుంచి కాపాడుకోవాల్సిన దుస్థితికీ గురయిన కుటుంబాలూ తెలుసు. జనవరి 1990 నుంచి సెప్టెంబర్ 1990 వరకు 3.5 లక్షలమంది కశ్మీరీ పండితులు శరణార్థులుగా తరలి వెళ్లారని రాహుల్ పండితా అంచనా. జమ్ముకు పారిపోయి చాలీ చాలని ఇళ్లలో, ధర్మశాలల్లో నివసించిన రాహుల్ కుటుంబం చివరకు ఢిల్లీ చేరుకుంది.కశ్మీరీ పండితుల విషయంలో మూడు దశాబ్దాలుగా ఏ ప్రభుత్వమూ న్యాయం చేయలేకపోయింది. ఇప్పటికీ వారు దుర్భరమైన జీవనాన్ని గడుపుతున్నారు. కొన్ని వందల సంవత్సరాలు కశ్మీర్‌లో నివసించిన వారు ఇవాళ చెట్టుకొకరూ, పుట్టకొకరూ చెల్లాచెదురయ్యారు. పండితులను ఊచకోత కోసిన వారిని కోర్టులు వదిలేశాయి. ‘మేము పెద్ద ఓటు బ్యాంకు కాదు కనుక మా గురించి ఎవరూ పట్టించుకోలేదు, మీడియాకు కూడా మా ఘోష వినిపించలేదు’ అని వారు వాపోతున్నారు. ఇవాళ దేశంలో అతి పెద్ద రాజకీయ పార్టీ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటోందని రాహుల్ పండితా చెప్పారు.కశ్మీరీ అంశం ఎలా పరిష్కారమవుతుంది? కశ్మీర్‌లో పండిత కుటుంబాలు వలస వెళ్లడానికి కారణాలను అన్వేషించకుండా సమస్య పరిష్కారం కాదని రాహుల్ పండితా అంటారు. కేవలం ఇస్లామిక్ మిలిటెంట్లే కాదు, మొత్తం మెజారిటీ మతస్థులు కశ్మీరీ పండితులపై ఎందుకు దాడి చేశారో, సాధారణ ప్రజలు కూడా తమ పట్ల క్రూరంగా ఎందుకు వ్యవహరించారో తేలాలని ఆయన అంటారు, కేవలం కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన గురించి, అదృశ్యాల గురించీ మాట్లాడితే సరిపోదన్నారు. కశ్మీరీ పండితుల సమస్యను ఎలా పరిష్కరించాలన్న విషయంలో భారత ప్రభుత్వానికి ఒక స్పష్టత లేదని రాహుల్ పండితా అభిప్రాయపడుతున్నారు. కశ్మీరీ ముస్లిం మెజారిటీ కశ్మీరీ పండితులను తిరిగి ఆమోదించే పరిస్థితి ఎలా కల్పించాలి, ఏ విధంగా వారి మధ్య చర్చలకు ప్రాతిపదిక కల్పించాలన్న విషయం చర్చించాల్సి ఉన్నదని ఆయన అన్నారు. అసలు కశ్మీరీ ముస్లింలు, ప్రజాస్వామ్యానికి పూర్తిగా కాకపోయినా గణనీయంగా విలువనిస్తున్న భారత్‌లో ఉండడం మంచిదా, లేక ఒక ఇస్లామిక్ రాజ్యంగా విఫలమై, ప్రజాస్వామ్యం పూర్తిగా విచ్ఛిన్నమై, ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్థాన్‌లో భాగం కావడం మంచిదా? ఆజాదీ కశ్మీర్ అచరణలో సాధ్యమా అన్న ప్రశ్నలను ఆయన లేవనెత్తారు. వీటన్నిటి గురించి స్వేచ్ఛగా చర్చించాలని రాహుల్ పండితా అభిప్రాయపడ్డారు.కశ్మీరీ నిర్వాసితుడైన రాహుల్ పండితా తన జీవితాన్ని ఈ దేశంలో ఇతర ప్రాంతాల్లో నిర్వాసితులైన ఆదీవాసీల్లో వెతుక్కోవడం చెప్పుకోదగ్గ విషయం. జార?ండ్, బస్తర్, ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర అడవుల్లో తిరిగి అక్కడి ఆదీవాసీల గురించి ఆయన విస్తృతంగా రాశారు. తాము ఉన్న ప్రాంతం నుంచి కూకటి వేళ్లతో సహా పెకిలించుకుపోయి నిరాశ్రయులుగా బతుకుతున్న వారి జీవితాలతో ఆయన మమేకమయ్యారు. గుజరాత్ అల్లర్ల సమయంలో ఒక మాజీ ఎంపీని దుండగులు చంపడాన్ని తన తండ్రి హర్షించినప్పుడు మానవత్వం గురించి గుర్తు చేసిన ఉదాత్తుడు రాహుల్ పండితా.కశ్మీరీ పండితుల అంశం బిజెపి ఎజెండాలో ఎప్పుడు చేరింది? రామజన్మభూమి కన్నా కశ్మీరీ పండితులకు బిజెపి తన ఆవిర్భావ సమయంలో ఎందుకు ప్రాధాన్యం ఇవ్వలేదు? కశ్మీరీ పండితుల గురించి బిజెపి ఒక ప్రతిపక్షంగా ఎన్నిసార్లు చట్టసభల్లో ప్రస్తావించింది? ఇవన్నీ చర్చనీయాంశమైన ప్రశ్నలు. వాజపేయి ప్రధానమంత్రి అయిన తర్వాత కశ్మీరీపండితుల దుస్థితి గురించి తెలుసుకుని ఎంతో బాధపడ్డారు. కాని ఏమి చేయాలో ఆయనకు కూడా పాలుపోలేదు. ఆడ్వాణీ హెూంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెలరోజుల్లోపే జమ్ములోని ఉదంపూర్ జిల్లాలోని రెండు గ్రామాల్లో మహిళలు, పిల్లలు అన్న తేడా లేకుండా 29 మంది తలలను ఉగ్రవాదులు ఉత్తరించారు. ఆ తర్వాత మరో రెండు నెలలకు ప్రేమనగర్ గ్రామంలో ఒక పెళ్లిలో పాల్గొన్న 25 మందిని ఊచకోత కోశారు. ‘వారి భద్రత గురించి హామీ ఇవ్వకుండా వారిని అదే గ్రామాల్లో జీవించాలని నేనెలా చెప్పగలను’ అని ఆడ్వాణీ తన ఆత్మకథలో ఆవేదన వ్యక్తం చేశారు. ‘మిమ్మల్ని రక్షించకపోతే నేను హెూంమంత్రిగా ఉండడం తగింది కాదు’ అని చెప్పిన ఆడ్వాణీ తన హయాంలో కశ్మీరీ పండితుల పునరావాసానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేకపోయారు. కశ్మీరీ పండితులు తిరిగి తమ రాష్ట్రంలోని స్వస్థలాల్లో ప్రవేశించలేని పరిస్థితి రానంతవరకూ కశ్మీరీ సమస్యకు గౌరవనీయమైన, శాశ్వతమైన పరిష్కారం లభిస్తుందని అనుకోను అని ఆడ్వాణీ ప్రకటించారు. ‘కశ్మీరీ ఫైల్స్’ను మెచ్చుకున్న మోదీ వద్ద కశ్మీరీ పండితుల సమస్యకు ఎలాంటి పరిష్కారం ఉన్నది? కనీసం ఇప్పటికైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిష్కారం సాధించే ప్రయత్నం జరుగుతుందా? కశ్మీరీ పండితులు శరణార్థులుగా వెళ్లడం అనేది కేవలం మతపరమైన సమస్యగా, రాజకీయ అంశంగా భావించినంత కాలం ఆ సమస్యకు పరిష్కారం లభించదు. అసలు భారతదేశంలో శరణార్థులుగా, నిర్వాసితులుగా మారడం అనేది ఒక నిరంతర ప్రక్రియ. దేశ వ్యాప్తంగా కొన్ని లక్షలమంది నిర్వాసితులుగా మారుతున్నారని ఢిల్లీలోని ‘ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్’ నిర్వహించిన అధ్యయనం మాత్రమే కాదు ‘ప్రపంచ శరణార్థుల సర్వే’ సైతం స్పష్టం చేసింది. ఈశాన్య భారత రాష్ట్రాలలో జరిగిన హింసాకాండ వల్ల వేలాది మంది శరణార్థులయ్యారు. బస్తర్‌లో వేలాది ఆదివాసీలు శరణార్థులుగా జీవిస్తున్నారు. మావోయిస్టులకు వ్యతిరేకంగా సల్వాజుడుంలో ఒకప్పుడు ప్రభుత్వం ఉపయోగించుకున్న ఆదివాసీలు ఏ రాష్ట్రానికి చెందిన వారమనేది తెలియక అంతర్ రాష్ట్ర సరిహద్దు అడవుల్లో ఎలాంటి గుర్తింపు లేకుండా జీవిస్తున్నారని, వారిని ఏ రాష్ట్రమూ స్వీకరించడం లేదని ఒక ఎన్జీవో తెలిపింది. ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన వేలాది మంది అనేక రాష్ట్రాల్లో తమ మనుగడ కోసం పోరాడుతున్నారు. ప్రజలను ఓటు బ్యాంకులుగా భావించినంతకాలం ఈ దేశంలో కశ్మీరీ పండితులకే కాదు, మరే రకమైన నిర్వాసితుల సమస్యకు కూడా పరిష్కారం లభించదు.

## పన్ను కట్టేవారికీ ఒక సంఘం కావాలి!

ఇప్పుడు దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఘం ఒకటి ఏర్పడాల్సిన అవసరం ఉంది. ఏ ప్రభుత్వం పాలించినా ఈ పన్ను చెల్లింపుదారుల సంఘం ఆమోదం లేకుండా ఉచిత విద్యుత్, ఉచిత నీరు, ఉచిత పంపిణీ, ఋణమాఫీలు ప్రకటించకూడదు. ఏ పథకాలు ప్రకటించినా, ముందుగా దాని బ్లూప్రింటును ఈ సంఘం ముందు ఉంచి దాని సమ్మతిని తీసుకోవాలి. ఎంపీలు, ఎమ్మెల్యేల జీతాలు, వారు పొందే ఇతర ప్రయోజనాలకు కూడా దీన్ని వర్తింపజేయాలి. ఇలాంటి ఒక ప్రక్రియను అమలు చేయటం ప్రస్తుత పరిస్థితుల్లో దేశ క్షేమానికి కీలకం. పౌరుల పన్ను చెల్లింపుల నుంచి వచ్చే డబ్బును ఎలా ఉపయోగించాలో చెప్పే హక్కు కూడా వారికే ఉండాలి. ఓట్ల కోసం పంచే ఉచితాలకు ఆకర్షితులై సాధారణ ప్రజలు రాజకీయ పార్టీలకు మొగ్గు చూపుతారు. కానీ దీని వల్ల దేశ ప్రజలు సంపదను సృష్టించటం చేతకాని సోమరులవుతారు. ఫలితంగా దేశం అథోగతి పాలవుతుంది. ప్రభుత్వాలు విద్య, వైద్యాలను మాత్రమే ఉచితంగా ఇవ్వాలి. పౌరులు పన్నులు కట్టేది దేశ అభివృద్ధి కోసం, దేశాన్ని అవినీతి ప్రభుత్వాల చేతుల్లో పెట్టి నాశనం చెయ్యడానికి కాదు.



# మార్కాపురంజిల్లా సాధనకై రిలే నిరాహారదీక్షలు



ఒంగోలు 30.03.22 ప్రజాపాలన ప్రతినిధి. మార్కాపురంను ప్రత్యేక జిల్లా చేయాలని కోరుతూ మార్కాపురం జిల్లా సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నేటి నుండి రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది. మొదటిరోజు దీక్షలలో జేఏసీ వైస్ చైర్మన్ మరియు జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్, జిల్లా సాధన సమితి చైర్మన్ కందుల నారాయణ రెడ్డి, జిల్లా సాధన సమితి కోశాధికారి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా సాధన సమితి కన్వీనర్ సైదా, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సుదర్శన్, సీపిఐ నాయకులు అందే నాసరయ్య, సీపిఎం నాయకులు రూబెన్, బాల నాగయ్యలు పాల్గొన్నారు. ఈ నిరాహారదీక్షలను ఉద్యేశించి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతం పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం అని మార్కాపురం జిల్లా కేంద్రంగా అవ్వటానికి అన్ని విధాలుగా సరైన ప్రాంతమని, ఈ మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో అపారమైన నీటివనరులు అన్ని రకాల పంటలు పండే భూములు ఉన్నాయని అలాగే మార్కాపురంను జిల్లాగా ప్రకటిస్తే ఈ ప్రాంతం చుట్టూ ఉన్న ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్యా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. అయితే మార్కాపురం జిల్లాగా ఏర్పడకపోతే ఈ పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి మరింత దూరం అవుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల అభీష్టాన్ని పరిగణలోకి తీసుకొని జిల్లాగా ప్రకటిస్తే ఈ ప్రాంతవాసులకు మరింత మేలుచేసిన వారవుతారని తెలియజేశారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, జిల్లా సాధన సమితి చైర్మన్ కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేస్తానని హామీ గుప్పించిన వైఎస్సార్సీపీకి చెందిన ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ తీరా ఇప్పుడు మార్కాపురం జిల్లా విషయమై అసెంబ్లీలో కానీ, బయటకానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని అన్నారు. మార్కాపురం ప్రాంతంలోని అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఏకమై పోరాటం చేస్తేనే మార్కాపురంను నూతన జిల్లా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని నారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ జిల్లా ప్రజలు అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం జిల్లాల విభజన నిర్ణయం తీసుకుందని అన్నారు. మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మొదటిరోజు చేపట్టిన ఈ నిరాహారదీక్షలకు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా మద్దతు పలికారు. ఇంకా ఈ దీక్షలలో ప్రకాశంజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు, కార్పోరేటర్ మలగా రమేష్, ప్రకాశంజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ముత్యాల కళ్యాణ్ పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం పని చేస్తాం: సిఐ కనకారావు




నందిగామ మార్చి 30ప్రజాపాలనప్రతినిధి:పోలీసులు అంటే కేవలం రక్షకభటులు మాత్రమే కాదు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజల ఆరోగ్యాలను కూడా కాపాడి వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేసేవారు అన టా నికి స్థానిక సీఐ కనకారావు నిదర్శనం గా చెప్పవచ్చు మండువేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేక్రమంలోస్టేషన్ ఆవరణలోచలువ పందిరి ఏర్పాటు చేసి ప్రజలకు దా హార్తి తీర్చుతున్నారు. మార్చి నెలాఖరు అవటంతో సూర్యుడు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదుకావడంతో ప్రజల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్ ఆవరణలో తాటా కులతో ఆవరణ మొత్తం చలువ పందిరి ఏర్పాటు చేశారు. అంతేకాక చలువ పందిరి లో కూర్చోడానికి కు ర్చీలు వారికి దాహం వేస్తే చల్లని నీరు త్రాగడానికి చలి వేంద్రం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కన కారావు పత్రికాముఖంగామాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు నందిగామ డిఎస్పి నాగేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో తమ సిబ్బంది తాము పని చేస్తున్నామని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు కృషి ఎనలేనిది: ఎన్ఆర్ఐ కొవ్వలి రామ్మోహన్




నరసాపురం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి ఎనలేనిదని ఎన్ఆర్ఐ, నర్సాపురం నియోజకవర్గ తెదేపా యువనేత కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. అమెరికాలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకల్లో తణుకు మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో కలిసి రామ్మోహన్ నాయుడు పాల్గొని కేకును కట్ చేశారు. రాష్ట్రంలో పేదరికం పోవాలన్నా, సామాన్య ప్రజల కష్టాలు తీరాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ 40 వసంతాల వేడుకలను 40 దేశాల్లోని 200 నగరాల్లో ఘనంగా జరిగాయని ఆయన అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చంద్రబాబు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దువంటి సంస్కరణలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న ఫుడ్ సెక్యూరిటీ విధానాన్ని రూ. 2కే కిలో బియ్యం పథకంతో ఎన్టీఆర్ ఎప్పుడో అమల్లో పెట్టారని ఎన్టీఆర్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా పార్టీ మరింత బలోపేతమవుతుందని అన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని, జగన్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు అన్నిరకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భవిష్యత్ తెలుగుదేశం పార్టీదేనని అందుకు జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అన్నారు. వర్చువల్ సమావేశంలో టీడీ జనార్ధన్, చింతమనేని ప్రభాకర్, ఏలూరు సాంబ శివరావు, పంచుమర్తి నాగ మల్లేశ్వరరావు, గొర్రెపాటి చందు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అన్నే రమణ, తాడి రామసత్యం, చల్లా వంశీ, కురసాల స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి



కారంపూడి..మార్చ్30...ప్రజాపాలన.. ప్రతినిధి :కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పెద్దకొదమగుండ్ల పరిధిలో గల బ్రహ్మనాయుడు కాలనీకి చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్త లక్ష్మినారాయణ ను మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి బుధవారం పరామర్శించారు కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న పిఆర్కే బ్రహ్మనాయుడు కాలనీ చేరుకొని లక్ష్మి నారాయణ ఇంటికి వెళ్లారు. అనంతరం అయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు నిరుపేద కావటంతో వైద్య ఖర్చుల కోసం 75 వేల రూపాయల చెక్కును అందించారు. ఆసుపత్రి అయ్యే ఖర్చు మొత్తం అందచేస్తామని హామీఇచ్చారు కార్యకర్తలను ఆదుకోవటానికి పిన్నెల్లి కుటుంబం ఎప్పుడు ముందు ఉంటారన్న పదానికి నిలువెత్తు నిదర్శనం. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, పెద్దకొదమగుండ్ల సర్పంచ్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, కారంపూడి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, మేకపోతు. శ్రీనివాస రెడ్డి, యూత్ నాయకులు అల్లు. వెంకటేశ్వరరెడ్డి, కారంపూడి చెన్నకేశవ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా. ప్రసాద్ యాదవ్, వైసీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి, కాపు సంఘం నాయకులు జక్కా. నరసింహరావు, చింతపల్లి సర్పంచ్ పంగులూరి. రామకృష్ణయ్య, కారంపూడి ఎంపిటీసీ షేక్. అబ్దుల్ ఆరిఫ్, సయ్యద్. సాజన్, ఆశం. విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లో ఇటీవల వివాహమైన తెదేపా నేత ఉద్దండు కు మారుడు కుటుంభాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య వారి ఇంటికి వచ్చి నూతన వధూవరులకు శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా సౌ మ్యకి సాంప్రదాయబద్ధంగా పూలు పళ్ళు అందజే శా రు ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ నిర్వహించడం అ భినందనీయం : ఎమ్మెల్సీ మొండితోక అరుణ్



నందిగామ మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లో గీతా మందిర్ వద్ద మహిళలకు, బాలికలకు ఉపా ధి కల్పించే నిమిత్తం బ్యాంకర్ల గ్రామీణ మరియు అభి వృద్ధి సంస్థ హైదరాబాద్ బి ఐ ఆర్ ఈ డి సహకారం తో శ్రీ భగవాన్ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ మ రియు ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ కేంద్రం ముగింపు కా ర్యక్రమంలో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు , అనంతరం సంస్థ ఆ ధ్వర్యంలో శిక్షణ తీసుకున్న మహిళలకు ఎమ్మెల్సీ స ర్టిఫికెట్లను అందజేశారు ముందుగా భగవాన్ శ్రీసత్య సాయి బాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి శిక్షణ కొరకు ఇటువంటి కార్యక్రమ మును నిర్వహిస్తున్నందుకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి వారికి ముందుగా ప్రత్యేకమైన అభినం దనలు తెలిపారు , 37 రోజుల కాలపరిమితితో ఉచిత మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పిస్తూ సు మారుగా 60 మంది మహిళలకు ఇటువంటి శిక్షణ త రగతులు నిర్వహించడం శిక్షణ అనంతరం మహిళ లు తమకు తాముగా స్వయం ఉపాధిగా వారికి వారే డబ్బులు సంపాదించుకునేలా వారిని తీర్చిదిద్దే బా ధ్యతలు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు తీసుకోవడం చాలా గర్వించదగ్గ విషయమని రాను న్న రోజులలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు ఇటువంటి మరెన్నో మంచి కార్యక్రమాలు చే యాలని ఆశిస్తూ ,భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరా వు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాకెమ్ ఫార్మా వారి సేవలు అభినందనీయం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:బుధ వారం, అగ్రహారం గ్రామంలో రాకెమ్ ఫార్మా వారి సౌజ న్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్,సిసి కె మెరా లు,టీవీ, ఇంటి ఇంటికి పంపిణీ చెయ్యబడే వా టర్ క్యాన్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,జ గ్గ య్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాకెమ్ ఫార్మా వారు రాష్ట్రంలో నే ఏ ఫార్మా కంపెనీ చేయలేని సేవలను అందిస్తోందని, ఇలా ఒక గ్రామానికి ఐదు లక్షల రూపాయలను వె చ్చించి మంచినీటి సౌకర్యం కల్పించడం అలాగే సిసి కెమెరాల ను ఏర్పాటు చేయడం అభినందనీయ మ ని,జగ్గయ్యపేట పట్టణంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉక్కు కళావేదిక లో సై తం మౌలిక సదుపాయాలు ఏర్పాటు కు సహకారాన్ని అందించాలని అడగానే తప్పకుండా యాజమాన్యం తో సంప్రదించి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈవిధంగా రాకేం ఫార్మా వారు అభివృద్ధి లో భాగస్వా మ్యం వహించడం హర్షనీయం అని, వారు ఇప్పటికే ప్రభుత్వ హస్పటల్ ను అభివృద్ధి చేయడానికి కూడా తమవంతు సహకారాన్ని అందించారు అని, అలాగే భవిష్యత్ లో వారి సేవలను మరింతగా అందించాల ని ఆకాంక్షించారు, అలాగే ఈరోజు ప్రభుత్వ పాఠశాల లో ఇంగ్లీషు మీడియం చదువు అందించాలనే ఉద్దే శ్యం తో మన బడి నాడు నేడు కార్యక్రమాని చెప్పటి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన విద్యదా త ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డని, అమ్మ ఒడి ద్వారా ప్రతి పిల్లవాడి తల్లి ఎకౌంటు లో పదిహేను వే ల రూపాయలు జమ చేసి వారి భవిష్యత్తు కి భరోసా ను కల్పించారన్నారుఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాం క్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు శ్రీనివాస్,వెంక టేష్ ,జ్వాల,రాంబాబు,వెంకయ్య, శివ,శ్రీహరి,ప్రభుత్వ స్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాండు,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్, మంచినీటి సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష



నరసాపురం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గంలో విద్యుత్ సమస్య తీరనుందని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విద్యుత్, ఆర్. డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కొరతను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని నియోజకవర్గ పరిధిలో ఉన్న 33 కె.వి లైన్లను రూ. 2 కోట్ల 50 లక్షల రూపాయలతో 30 కిలోమీటర్ల మేర బలోపేతం చేయడం పూర్తయిందని అన్నారు. రాబోవు వేసవి ఎద్దటిని అధిగమించడానికి మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామం, మొగల్తూరు మండలం మొగల్తూరులో ప్రస్తుతం ఉన్న 5 ఎంవీఏ కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్లకు అదనంగా మరో 5 ఎంవీఏ కెపాసిటీ గల పవర్ ట్రాన్స్ఫార్మర్లులు ఏర్పాటు చేసేందుకు రూ. 1కోటి 64 లక్షల రూపాయలు మంజూరయ్యాయని వాటిని త్వరితగతిన పూర్తిచేసి ఈ వేసవిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇకపై విద్యుత్ కోతలు ఉండకూడదని విద్యుత్ అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో శాసనసభ్యులు మాట్లాడుతూ రాబోవు వేసవి దృష్ట్యా ప్రజలందరికీ అందించే మంచినీటి విషయంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. మంచినీటి చెరువులన్నింటిని పూర్తిస్థాయిలో నింపుకోవాలని. నిర్దిష్ట సమయంలో పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని అన్నారు. సీపీడబ్ల్యూ స్కీంల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అధికారులు అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమీక్షలో జడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, ఎలక్ట్రికల్ ఈఈ బళ్ల సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ డిఈ గిరి, ఎస్.జే.ఈలు బుజ్జేశ్వరరావు, సురేష్, ఎలక్ట్రికల్ జెఈలు ప్రభాకరరావు, కె సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన చైర్ పర్సన్



నరసాపురం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : బుధవారం ఉదయం పట్టణంలోని 9వ వార్డులో మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు పర్యటించారు. వార్డులోని పారిశుద్ధ్య పనులను ఆమె పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నరసాపురంను క్లీన్ పట్టణంగా రూపు దిద్దేందుకు ప్రతి పౌరుడు పారిశుద్ధ్య సిబ్బందికి తమవంతు సహకారాన్ని అందించాలని సూచించారు. ప్రజలు రోడ్లపైన, డ్రైన్లలో చెత్త వేయకుండా డస్ట్ బిన్లలో తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరు వరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని చైర్ పర్సన్ సూచించారు. అనంతరం మంచినీటి సరఫరా పైపులైన్ల లీకేజీలను అరికట్టే పరికరాలను కాంట్రాక్ట్ కమిటీ సభ్యులు కావలి నాని, గోరు సత్తిబాబు, వంగా శ్రీకాంత్ కన్నా, కేసరి గంగరాజు, పతివాడ మార్కండేయులు, జిల్లెళ్ళ దిలీప్ కుమార్ లతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కస్తూరి ఇందిరాదేవి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. శ్రీనివాస్, మున్సిపల్ ఇంజినీర్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సెక్రెటరీలు, మరియు. తదితరులు పాల్గొన్నారు . అనంతరం 31 వార్డులు గానూ పైపులైను లీకేజీ మెటీరియల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ వెంకట రమణ జయరాజు గారు మరియు కాంట్రాక్టు కమిటీ సభ్యులు. కావాలినాన్ని గారు. గోరు సత్తిబాబు గారు. వంగా శ్రీకాంత్ కన్నా గారు. కేసరి గంగరాజు గారు. పతివాడ మార్కండేయులు గారు. జిల్లెళ్ళ దిలీప్ కుమార్ గారు. మరియు తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాం: ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు



కంచికచర్ల మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని చెవిటికల్లు గ్రామంలో కాంప్రహెన్సివ్ ప్రొటెక్టివ్ వాటర్ స్కీమ్ ను శాసనసభ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు పరిశీలించారు ,అనంతరం ఇటీవల మరమ్మత్తు పనులు పూర్తి చేసుకున్న ఫిల్టర్ బెడ్ ల ను ,పంపు సెట్లను పరిశీలించి అధికారులతో మాట్లా డారు ,అనంతరం ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధిచేసిన తా గునీటిని ఆయా గ్రామాల పరిధిలోని ఓవర్ హెడ్ ట్యాంకులకు విడుదల చేశారుఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇ బ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు , ఆయా గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకు ల ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు చే పట్టడమే కాకుండా , శుద్ధిచేసిన రక్షిత మంచినీటిని ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు అనంతరం నియోజకవర్గంలో సిపిడబ్ల్యుస్ స్కీముల్లో దెబ్బతిన్న పంపుసెట్లు ,ఫిల్టర్లు- పైపులైన్ల వివరాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు ,వాటిని మరమ్మతులకు అవసరమైన నిధుల విడుదలకు ప్ర భుత్వానికి ప్రతిపాదనలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎంపీపీ ,జడ్పిటిసి,గ్రామ సర్పంచ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు , పలువురు వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పాడి రైతులకు మేలు చేయడం సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కడియం రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలం కడియపులంక గ్రామంలో పశు వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్. ఈ పశువులు దాణా పంపిణి కార్యక్రమం కడియపులంక సొసైటీ నందు రైతులకు సంపూర్ణ పశువుల దాణాను అందించారు. పశు సంవర్ధక శాఖ ఏ.డి డా" సత్యనారాయణ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం రెండు మండలాలకు 26 టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా పాడి రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్డర్ నమోదు చేయడం జరిగిందిని, కేజీ సంపూర్ణ దాణా రూ. 15.80/ – లకు గాను ప్రభుత్వం రూ. 9.30/ – సబ్సిడీ ఇవ్వగా, రైతు వాటా రూ. 6.50/- చెల్లించారని తెలియచేసారు. అనంతరం పాడి రైతులకు పశువులు దాణాను అందించారు,నాగేశ్వర్ మాట్లాడుతూ పాడి రైతులుకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని, రైతులుకు ఎటువంటి ఇబ్బందులూ ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలియపరచారు, పశు సంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడుతూ ఎటువంటి కొరత లేకుండా ప్రతి రైతుకు పశువులు దాణా విధిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరక్టర్ భిమిరెడ్డి నాగేంద్ర,మండల వ్యవసాయ సలహా ఛైర్మన్ ఈలి గోపాలం,సభ్యులు దాసరి శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ తిరుమలశెట్టి శ్రీను, డైరెక్టర్స్ వారా రాము %ꀏ% తుపాటి వారాలు, కడియపులంక ఇంఛార్జి వుటుకురి శైలజ గోవింద్ రాజు, ఎంపీటీసీలు అన్నందేవుల దుర్గారావు, అయితిరెడ్డి వెంకట స్వామీ, వార్డు మెంబర్లు అన్నందేవుల శ్రీను, గండి రమణ, సూర్యనారాయణ, చీకట్ల మాచరయ్య,బోడపాటి మూర్తి, వైఎస్సార్సీపీ నాయకులు తాడాల చక్రవర్తి, కొత్తపల్లి శివాజీ, ముత్యం జగదీష్,గాదా రామకృష్ణ, నాగిరెడ్డి రామకృష్ణ, మరియు కడియం మండల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వై ఎస్ ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు,వ్యవసాయ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు కృతజ్ఞతలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 30: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 28 29 తేదీలలో నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు. గుడివాడ కామ్రేడ్ సుందరయ్య భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో సి ఐ టి యు గుడివాడ పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రెండు రోజులు నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెకు కనివిని ఎరుగని విధంగా గుడివాడ పట్టణంలో స్పందన లభించడం హర్షణీయమని అన్నారు. చిన్న పరిశ్రమలు మరియు రవాణా రంగంలో కీలక భూమిక పోషించే గుడివాడ పట్టణంలో గత నలభై సంవత్సరాలుగా ఎన్నడూ జరగని విధంగ సమ్మె జరగడం కేంద్ర ప్రభుత్వంపై ప్రజలకున్న వ్యతిరేకతకు నిదర్శనమని లక్ష్మణరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుతూ రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని లక్ష్మణరావు తెలిపారు.

## మెప్మా అధికారులపై ఏసిబి అధికారులు తనిఖీ లు చేయాలి: సిపిఐ నాయకులు డేగా సత్యం, మహేష్




కావలి మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని పొదుపు సంఘాల గ్రూపు సభ్యులకు తెలియకుండా మెప్మా అధికారులు భారీ అవినీతికి పాల్పడుతున్న వారిపై ఎసిబి అధికారులు తనిఖీలు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డేగా సత్యం , ఎఐటియుసి రాష్ట్ర సమితి మెంబర్ పసుపులేటి మహేష్ ఆరోపించారు. బుధవారం జర్నలిస్ట్ క్లబ్ లో వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల గ్రూపులలో గ్రూపు సభ్యులకు తెలియకుండానే మెప్మా అధికారులు బ్యాంకు మేనేజర్ లతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని లక్షల రూపాయలు లోన్లు ఇప్పించి సభ్యులకు తెలియకుండానే లంచాల పేరుతో లక్షల రూపాయలు గుంజుకుటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ అవినీతికి మూల కారణం టౌన్ లెవల్ ఫెడరేషన్ అధికారి ఎస్కే జరీనా కారణం అన్నారు. ఆమెను సమాచారం అడిగితే ఇవ్వకుపోగా ఎవరైతే సమాచారం అడుగుతారో వారి మీదనే తప్పుడు కేసులు పెడతున్నారని అన్నారు.. 31 వార్డు నందు దీప్తి పొదుపు గ్రూపు బ్యాంక్ ఆప్ ఇండియాలో లోన్ తీసుకుని క్లియర్ కాకుండానే అదే గ్రూపు పేరుతో ఎన్. డి. సి. సి బ్యాంకు లో 7 లక్షల రూపాయలు మంజూరు చేయించి 4 లక్షల రూపాయలు మాత్రమే గ్రూపు సభ్యులకు ఇచ్చి మిగతా 3లక్షల రూపాయలు మెప్మా అధికారులు టౌన్ లెవల్ ఫెడరేషన్ అధికారి జరీనా ,సిఓ లు ,ఆర్పీ లు మింగేశారన్నారు. ఇది ఒక్కటే కాదని ఇలా చాలా పొదుపు గ్రూపులైన కావ్యా,క్రాంతి, కలుగోలు శాంభవి ,సంతోషమాత,దత్తాత్రేయ, శాంతి,లక్ష్మీప్రసన్న గ్రూపులలో లక్షల రూపాయలు దండుకోని ఉన్నారన్నారు. ఈ మధ్యకాలంలో 31 వార్డు వైసీపీ నాయకులు తల్లపనేని ప్రభాకర్ చౌదరి దృష్టికి కూడా రాగా ఆయన కూడా ఆయన పరిధిలోని17 గ్రూపుల సమాచరం సేకరించి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లారన్నారు. ఎమ్మెల్యే మెప్మా అధికారులపై విచారణ జరిపించినా వారిపై చర్యలు తీసుకోకపోవటం విచారకరం అన్నారు. అలానే పట్టణంలోనే 72 ఆర్పీలు ,5 మంది సిఓలు ,సిమ్ యమ్ ఒకరు ,టి ఎల్ ఫ్ ఒకరు ఉన్నారని వీరందరి రికార్డులను పరిశీలిస్తే కోట్ల రూపాయల అవినీతి బయటపడుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా మెప్మా అధికారులపై ఎసిబి అధికారులు దృష్టి సారించి వారి రికార్డులను తనిఖీ చేసి వారి చేసిన దోపిడీ ని బట్టబయలు చేయాలని కోరారు.

## మామిళ్ళపల్లి లో సి సి రోడ్లు ప్రారంభం



పొన్నూరు మార్చ్30 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ జాలాది యానాది రావు పనులను పర్యవేక్షిస్తూ అనంతరం మాట్లాడుతూ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో గ్రామాల అభివృద్ధి బాట పడుతున్నాయని ఈ సందర్భంగా అన్నారు గ్రామంలో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు



వినుకొండ మార్చి 30(ప్రజాపాలన ప్రతినిధి): ఈపూరు మండలం కొచర్ల తండాలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన 10 కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నరసరావుపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని కోచ్చెర్ల తండా లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలను జీ.వి ఆంజనేయులు ఈరోజు బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. శివశక్తి లీలా అంజన్ పౌండేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు వంట సామాగ్రి,దుస్తులు,బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను అందించాలని కోరారు.

## నాడు- నేడు పనుల నాణ్యతలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే అంబటి రాంబాబు



సత్తెనపల్లి: ప్రజాపాలన :విద్యా, వైద్య రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యశాలాల,పాఠశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు, బోధనా ప్రమాణాల మెరుగుదల కోసం నాడు-నేడు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లిఉన్నత పాఠశాల లో రెండవ దశలో జరుగుతున్న మనబడి నాడు- నేడులి కార్యక్రమం పై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఈ పథకం లో జరుగుతున్న పనుల్లో, నిర్మాణాల్లో రాజీ పడొద్దని నిబంధనలు ప్రకారం పనులు చేయకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలు సక్రమంగా పని చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదనపు గదుల మంజూరు ఇతర మార్పులు చేర్పులు ఉంటే ప్రధానోపాధ్యాయులు, చైర్మన్ లు ఎం ఈ ఓ లను కలిసి చర్చించాలని సూచించారు. విద్యా ,వైద్య రంగాల్లో ఈ ప్రభుత్వం బృహత్తరమై న సంస్కరణలు ప్రవేశపెడుతూ అత్యధిక నిధులు కేటాయిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను అన్ని రంగాల్లో మెరుగుపరచాలని ఆయన సూచించారు. పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ ల తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమ రావు, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, జడ్పిటిసి జూనెబోయిన హరీష్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## చినకాకాని లో రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ మురుగుడు, ఆర్కే



పొన్నూరు మార్చ్30 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గం చినకాకాని గ్రామం బైపాస్ రోడ్డు లో రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు చేశారు. ఆర్ కె మాట్లాడుతూ ఈ భవన నిర్మాణానికి కావలసినటువంటి 20 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, ఈ స్థలం కేటాయింపుకి తనతోపాటు అధికారులందరు కృషి చేశారని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు విపత్తుల సమయంలో ప్రజలకు అనేక రకాల సేవలను అందిస్తున్నారని, వైద్య సేవలకు అవసరమైనటువంటి రక్తాన్ని ఎంతో మందికి ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. నా వంతు సహాయంగా అన్నయ్య రాజ్యసభ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి నిధుల నుండి అత్యాధునికమైన అంబులెన్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైనటువంటి 20 సెంట్ల స్థలాన్ని కేటాయింపు చేసినందుకు ఎమ్మెల్యే ఆర్కే ని రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్ సభ్యులు సన్మానించారు.

## ఆర్థిక సహాయం అందించిన జనసేన నేతలు



నరసాపురం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టిపాలెం గ్రామానికి చెందిన మల్లాడి గోపాలం కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న దుబాయిలోని పవనిజం సేవాసమితి, మేడిది వెంకట నరసింహారావు, మాలి కృష్ణాజీ, మాలి నాగభూషణం, మాలి సత్య, అయితం పవన్ సత్యస్వరూప్ తదితరులు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ చేతుల మీదగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మల్లాడి గోపాలం కుటుంబ సభ్యులకు అందజేశారు. సందర్భంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తమకు ఆర్థిక సహాయం అందించినందుకు మల్లాడి గోపాలం కుటుంబ సభ్యులు జనసేన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు బందెల రవీంద్రబాబు, తెలగంశెట్టి సత్యనారాయణ. పోలిశెట్టి నళిని, వట్టిప్రోలు సతీష్, తోట నాని, యర్రంశెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రం కోరుతూ తెదేపా నేతల నిరసన దీక్ష



నరసాపురం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లోని దీక్షా శిబిరంలో 58 వ రోజు బుధవారం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో తెదేపా నేతలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ రిలే దీక్షలో తెదేపా నేతలు పొత్తూరి రామరాజు, జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమామహేశ్వరరావు, సంధి నరసింహారావు, జక్కం దుర్గానాగేశ్వర రావు, తిరుమాని శశిదేవి, జక్కం కాశీ, భూపతి బాబ్జి, మల్లాడి నరసింహారావు, పూసల లక్ష్మి, శ్యామ్ కుమార్ రాజు, వెలగల రామకృష్ణ, ఎండి యూనిస్ బేగం, బోరా చిన్నాయమ్మ, చెల్లుబోయిన వాసుబాబు, దొంగ పద్మారావు, మల్లుల సీతయ్య, దొంగ రమేష్, జక్కంశెట్టి మురళి, గల్లా బాబ్జి, పెంద్ర శ్రీను, కొట్టు వీర వెంకట సత్యనారాయణ, కరణం రాంబాబు, ఇంజేటి శాంతరత్నం, షేక్ మదీనా, షేక్ సిలార్ బేబీ, షేక్ ఖానాబీ, షేక్ కరిష్మా, షేక్ మీరాబీ, ఎండి వలీబీ తదితరులు పాల్గొనగా వీరికి మద్దతుగా అఖిలపక్ష నేతలు నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయరావు, కోటిపల్లి సురేష్, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, రాయుడు శ్రీరాములు, కొల్లు పెద్దిరాజు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పిండి ఆదినారాయణ, నక్కా ఆనంద్, డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పిప్పళ్ళ సుప్రజ, ఎండి మౌలాలి, పోలిశెట్టి సాంబ, గాది ఆదిబాబు, కాగిత వెంకటేశ్వరరావు బళ్ళ సత్తిబాబు తదితరులు పాల్గొని ఈ దీక్షలకు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నేతలు మాట్లాడుతూ గత 57 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, విద్య, వైద్య, వ్యాపార సంస్థల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం కోరుతూ స్వచ్ఛందంగా ఉద్యమం చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

## నృత్య ప్రదర్శనలో మేరీ స్టెల్లా కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో మేరీ స్టెల్లా కళాశాల విద్యార్థినులుఈ నెల 29వ తేదీన ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన సైన్షియా 20 22 స్టేట్ లెవెల్ పోటీల నృత్య ప్రదర్శనలో కనపరిచిన ఉత్తమ ప్రతిభకుకాను ప్రథమ బహుమతి లభిందించింది అని, ఆంధ్ర లయోలా కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం వారు నిర్వహించిన ఈ పోటీలలో నగరంలోని పలు ప్రముఖ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాల విద్యార్థినులకు ప్రథమ బహుమతి పొందడం సంతోషదాయకమని,ఈ సంధర్భంగా విద్యార్థినులకు అభినందన సభ ఏర్పాటు చేయడం అభినందాయకమని మారిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిస్టర్ జసింతా క్వాడ్రస్ ఆనందం వ్యక్తం చేశారు. మరియు తమ కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థినులు జి హేమలత, జె నవ్య చదరంగం పోటీలకు కృష్ణ యూనివర్సిటీ తరపున ఎంపిక అయ్యారని వీరిరువురు ఏప్రిల్ 1వ తేదీన ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ చెన్నై లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ చెస్ టోర్నమెంట్లో పాల్గొనటారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ స్లీవా, కో కరిక్యులర్ కోఆర్డినేటర్ డాక్టర్ వనజ, ఫిజికల్ డైరెక్టర్ వినీల తదితరులు పాల్గొన్నారు

## మాజీ శాసనసభ్యులు పాతూరి రామయ్య తో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి30: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిడుమోలు సిపిఎం మాజీ శాసన సభ్యులు పెద్దలు,గౌరవ పాతూరి రామయ్య" సత్కరించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, సర్పంచ్, ఉపసర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం: నిశ్శంకరావు శ్రీనివాసరావు



వినుకొండ మార్చి 30(ప్రజాపాలన ప్రతినిధి): నియోజకవర్గంలో ఈపూరు మండలం కొచ్చెర్ల తండా గ్రామంలో విద్యుత్ ప్రమాదం వలన 10 ఇళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి దాదాపు సూమారు 30లక్షల ఆర్థిక నష్టం జరిగింది .వినుకొండ జనసేన పార్టీ నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు వారి కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం అని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో కొచ్చెర్ల గ్రామ జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పొన్నూరు బార్ అసోసియేషన్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు



పొన్నూరు మార్చ్30 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నికలు ఈ నెలలో జరుగుతున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఖరారైనట్లు ఎన్నికలు ఎన్నికల అధికారి వట్టికూటి లీల ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులు మునిపల్లి పాండురంగ విఠల్ ప్రసాద్, బొనిగల అంకమ్మరావు నక్కా క్రిష్ణవైస్ ప్రెసిడెంట్ అభ్యర్థులుగాచిల్లర నాగరాజు, షేక్ బాజీ సాహెబ్. జనరల్ సెక్రటరీ అభ్యర్థులుగాచిల్లర నాగరాజు, షేక్ బాజీ సాహెబ్, బేతాళ ప్రకాశరావు. జాయింట్ సెక్రటరీ ట్రెజరర్, లైబ్రేరీయన్ పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలైన నేపథ్యంలో నామినేషన్లు వేసిన ఆయా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగిందని వట్టికూటి తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికైన జాయింట్ సెక్రటరీ యామా వెంకట నాగ కృష్ణ, ట్రెజరర్ భరతుల లక్ష్మి లైబ్రేరియన్ తలారి ఆంద్రుస్ లకు అభినందనలు తెలిపారు.

## వార్త నాగేశ్వరరావును పరామర్శించిన ఒంటేరు



కావలి మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణంలో ఇటీవల వార్తా కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు ఒలేటి నాగేశ్వరరావు పై దాడి చేయటాన్ని ఖండిస్తూ నాగేశ్వరరావును వారి ఇంట్లో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ రాజకీయాలపై కొంచెం సేపు చర్చించుకున్నారు.

## మహిళలు దిశ మొబైల్ అప్లికేషన్ను సద్వినియోగం చేసుకోవాలి: గన్నవరం సి.ఐ.శివాజీ




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి30: గన్నవరం పోలీస్ స్టేషన్లో వాసవ్య మహిళా మండలి, హెచ్ సి ఎల్ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన, మహిళలకు స్వయం ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథి కోమాకుల శివాజీ మాట్లాడుతూ మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా స్వయంగా ఎదగాలని కుటుంబ బాధ్యత సమర్థవంతంగా నిర్వహించాలని పిల్లలను సక్రమంగా చదివించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిర్వహిస్తున్న దిశ మొబైల్ అప్లికేషన్ను ప్రతి మహిళ విధిగా వారివారి స్మార్ట్ ఫోన్ నందు ఇన్స్టాల్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలని అవసర సమయంలో దానిని సక్రమంగా వినియోగించుకుని పోలీసు వారి సహాయం పొందాలని తెలియజేశారు. అవగాహన రాహిత్యం వల్ల జరిగే సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ అగంతకులు పంపే మెసేజ్ లను లింక్ లను ఓపెన్ చేయరాదని ఓటిపి లు ఆధార్ నెంబర్లు పాన్ నెంబర్లు ఎవరికీ ఫోన్ల ద్వారా తెలియజేయరాదని తద్వారా చాలా ఆర్థిక నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో ఫేస్బుక్ ట్విట్టర్ వాట్సాప్ వంటి మాధ్యమాల ద్వారా ఆగంతుకుల తో పరిచయం పెంచుకో రాదని వారి యొక్క మెసేజ్లకు స్పందించరాదని, తగు విధమైన రక్షణ ఫీచర్లను విధిగా వాడుకొని మీయొక్క వ్యక్తిగత సమాచారం అగంతకులు చేతిలో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## గ్రామం పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ సంకల్పం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మార్చి30:స్వచ్ఛ సంకల్పం లో భాగంగా బాపులపాడు మండలం వీరవల్లి పంచాయతీ లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛ సంకల్పం లో భాగంగా పొడి తడి చెత్త వేర్వేరు సేకరించేందుకు పంచాయతీ కేటాయించిన నాలుగు రిక్షా బండ్లను పంచాయతీ సర్పంచ్ పిల్లా అనిత రామారావు దంపతులు ఈవో శ్యామలరావు కలిసి ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి తిరిగి పొడి తడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తున్నారు. గ్రామస్తులు తమ ఇంట్లో చెత్తను రోడ్ల పై పడవేయకుండా డబ్బాలో నిల్వ ఉంచితే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు.ప్రతి రోజు స్వయంగా ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తారని ప్రతి ఒక్కరు గ్రామం పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సర్పంచ్ అనిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సచివాలయం సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు వాలంటిర్లు పాల్గొన్నారు.

# అద్భుతంగా 40 వసంతాల వేడుకలు



పర్చూరు,మార్చి30, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ 40 వసంతాల వేడుకలు... బాపట్ల పార్లమెంట్ వ్యాప్తంగా గ్రామ గ్రామాన అదుతేంగా నిర్వహింరని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిరావే దినో త్సవాన్ని పురస్కరించుకొని 40 వసంతాలు వేడుకలను, పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా,బాపట్ల పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అర్ధరాత్రి వరకు వేడుకలు నిర్వహించడం తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రాబోతుంది అనడానికి నిదర్శనంగా పేర్కొన వచ్చు అని అన్నారుతెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ చేతిలో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన తీరు అమోఘమన్నారు. పసుపు జెండా పండుగను కనీవినీ ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ప్రతి కుటుంబ సభ్యులకు,తెలుగు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామంలో వేడు కలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. మోటర్ సైకిల్ ర్యాలీ లు ,ప్రదర్శనలు, అన్నదానాలు చేసి పార్టీపై అభిమానాన్ని కనబరి చారన్నారు. పార్లమెంట్ వ్యాప్తంగా స్వఛ్ఛందంగా ,ఐక్యంగా వేడుకలను నిర్వహించి ఐక్యతను చాటారన్నారు.ఇదే సూర్తితో పార్టీ పూర్వ వైభ వానికి, ఎన్టీఆర్ ఆశయసాధన కోసం...చంద్రన్న నవ్యాంధ్ర కలలను నిజం చేసేందుకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో సైతం వేడుకలను మహోత్సవంలా జరిపి, తారకరామునికి ఘన నివాళు లర్పించడం ఆయనపై ఉన్న నిలువెత్తు అభిమానాన్ని తెలియజేశా రన్నారు.

## రిజర్వాయర్ల పనులు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే గ్రంధి




భీమవరం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో అమృత పథకంలో జరుగుతున్న రిజర్వాయర్ పనులను మరింత వేగవంతం చేయాలని పబ్లిక్ హెల్త్ డిఈ విజయ్ ను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రిజర్వాయర్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 38 వార్డులో రిజర్వాయర్ నిర్మాణం పని పూర్తయిందని ప్రస్తుతం ట్రయల్ రన్ జరుగుతుందని బీసీ కాలనీలో రిజర్వాయర్ నిర్మాణం పని కూడా పూర్తయిందని రెండు మూడు నెలల్లో ఈ రిజర్వాయర్ కూడా ప్రజా వినియోగంలోకి రానుందని తెలిపారు. త్రీ టౌన్లో నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులను కూడా వేగవంతం చేయడం జరిగిందని టిడ్కో ఇళ్లకు సంబంధించి మురుగు నీటిని శుద్ధిచేసే ఎస్.టి.పి ప్లాంట్ నిర్మాణ పనులు కూడా చురుకుగా జరుగుతున్నాయని అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని శాసన సభ్యులు తెలిపారు.

## యాంటీ లార్వా ఆపరేషన్ డ్రైవ్ ను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు సమీక్ష



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్ డ్రైవ్ ను వారం రోజుల పాటు యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో మలేరియా అధికారులు, శానిటేషన్ సెక్రటరీలతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హై రిస్క్ ప్రాంతాలపై ఆరా తీశారు. ఆయా ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా సిబ్బందిని, ఫాగింగ్ ఆటోలు, హ్యాండ్ స్ప్రేయింగ్ యంత్రాలని పెంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి కేంద్రాలను ఎప్పటికప్పుడు గుర్తించి.. లార్వా దశలోనే నియంత్రించడంపై దృష్టిసారించాలన్నారు. దోమల వృద్ధికి ఆవాసాలైన మురికి కుంటలు, కాలువలలో గుర్రపుడెక్కను తొలగిస్తూ రసాయనాలను పిచికారి చేయాలన్నారు. కాలువలు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. పగలు రాత్రి రెండు పూట్ల ఫాగింగ్ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యత గురించి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. తెల్లవారుజాము నుంచే క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఇదే సమయంలో మలేరియా సిబ్బందికి, సచివాలయ కార్యదర్శులకు మధ్య సమన్వయం తప్పనిసరి అని తెలిపారు. అలాగే ఉగాది నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గడప గడపకు కార్యక్రమానికి అధికారులందరూ సంసిద్ధం కావాలని ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ ఇంచార్జి బాబు శ్రీనివాస్ రావు, మలేరియా ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## నిండు గర్భిణిలకు సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించిన చల్లా ప్రభాకర్ రావు



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) :తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు గ్రామములో బుధవారం సామూహిక శ్రీమంతల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు జాతీయ అవార్డు గ్రహీత మరియు ప్రముఖ పారిశ్రామిక వేత్త రాష్ట్ర వైయస్ఆర్ సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా. ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నిండు గర్భిణుల విషయం లో తీసుకోవలసిన చర్యలు తీసుకుని పౌష్టిక ఆహారం అవసరం అని అంగన్వాడి లో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు అని,కరోనా సమయం లో స్థానిక శాసన సభ్యులు ఆదేశాల మేరకు గర్భిణిస్త్రీలకు కిట్లు పంపిణీ చేయడం ద్వారా కడుపులో బిడ్డను కూడా జ్ఞాపకం చేసుకుంటూ కార్యక్రమం జరిగించిన తీరు అద్భుతం అని అన్నారు . ఈ రోజు పసుపు కుంకుమలతో ,స్వీట్లు , ఫ్రూట్,గాజులు ,ఇచ్చి శాలువ కప్పి వారిని సన్మానించారు. నెలలు పూర్తి అయ్యే వరకు తగిన జాగ్రత్తలు పాటిస్తే తల్లి బిడ్డలు క్షేమం గా ఉంటారని ,ప్రతి గవర్నమెంట్ ఆసుపత్రిలో ఉన్న సేవలను ఉపయోగించు కోవలని సూచించారు....అనంతరం ఆశ వర్కర్లు , అంగన్వాడి సిబ్బంది గర్భిణీ స్త్రీలకు ఇచ్చిన గౌరవానికి చల్లా నీ అభినందించారు. ఈ కార్య క్రమంలో, అంగన్వాడి అధికారులు ,పి ఎ సి నెంబర్ చల్లా నానాజీ,ఆలమూరు ఉప సర్పంచ్ చల్లా లక్ష్మి భూషణం, ఉపాధ్యక్షులు వసంసెట్టి దుర్గాభవాని సాయిబాబా,ఎంపీటీసీ రవి విజయకుమార్, మేక అబ్బు,డిపి రావు, కోలా నాని,కిరణ్, అశోక,రాహుల్, తాకాసి సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## మిస్బా కుటుంబానికి న్యాయం చేయాలని పొన్నూరులో క్యాండిల్ ప్రదర్శన




పొన్నూరు మార్చ్30( ప్రజా పాలన ప్రతినిధి) :చిత్తూరు జిల్లా పలమనేరు లో గత వారం పదో తరగతి చదువుతున్న విద్యార్థిని మిస్బా ఆత్మహత్య కు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి మిస్బా కుటుంబానికి నష్టపరిహారం అందించాలని పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో బుధవారం రాత్రి టిడిపి మైనార్టీ నాయకులు క్యాండిల్ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. దిశా నువ్వెక్కడ? వైసిపి ప్రభుత్వంలో మైనార్టీ రక్షణ లేదు అని నినాదాలు చేశారు. అనంతరం మైనార్టీ నాయకులు ఎస్ కే బాజీ సాహెబ్ మాట్లాడుతూ వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం మిస్బా కుటుంబాన్ని పట్టించుకోలేదని రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ తోటి మహిళను పరామర్శించిన దాఖలాలు లేవని అన్నారు. వైసిపి నాయకులు నడుపుతున్న పాఠశాల ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిస్బా కుటుంబానికి న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రెసిడెంట్ అభ్యర్థిగా మధిర సామ్రాజ్యం అత్యధిక మెజారిటీతో గెలుపు



వినుకొండ మార్చి 30(ప్రజా పాలన ప్రతినిధి): వినుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల లో 87 ఓట్లకు గాను ప్రెసిడెంట్ అభ్యర్థిగా మధిర సామ్రాజ్యం 51 ఓట్ల మెజారిటీ గెలుపొందారు, సి హెచ్ ఎల్ న్ మూర్తి కి 11 ఓట్లు, ఎం వి అప్పారావు కు 11ఓట్లు, నోటా 3,వైస్ ప్రెసిడెంట్ గా యనమదల శ్రీనివాసరావు 19 ఓట్ల మెజరిటీతో గెలుపొందారు. శేఖర్ బాబు కు 33 ఓట్లు,నోటా కు 2,సెక్రెటరీ గా బత్తుల రమేష్,జాయింట్ సెక్రటరీ గా కళంగి చెన్నయ్య ట్రేసరెర్ కమ్ లైబ్రేరియన్ గా పి వి రమణారెడ్డి ఏకగ్రవంగా గెలుపొందారు. అనంతరం గెలుపొందిన వారికి సీనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమములో చెన్నకేశవ రెడ్డి, ఎం ఎన్ ప్రసాద్,దేవరాజు, ఎలీషా,సోమశేఖర్,గౌస్ మొహిద్దిన్ ఖాన్,వీరాంజనేయ చౌదరి,ఆంజనేయులు,చంద్రమోహన్,సీతారామాంజనేయులు,తదితర జూనియర్ మరియు సీనియర్ న్యాయ వాదులు పాల్గొని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## స్వామి వారి ఆదాయం 7.57 లక్షలు



పొన్నూరు మార్చ్30 (ప్రజా పాలన ప్రతినిధి) : పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. హుండీలు లెక్కించగా స్వామివార్లకు రూ.7,57,135/- ఆదాయం వచ్చిందని శ్రీ సాక్షి భావన్నారాయణ స్వామి దేవస్థానము అసిస్టెంట్ కమిషనర్ రమణమ్మ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో ఆలయ ఈవో టి.శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు పి.రమేష్,ఆర్.ఆదిశేషు,కే.కోటమ్మ,ఎ.అనంతలక్ష్మి లు పాల్గొన్నారు.

## చీరాల విచ్చేసిన శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి

**ఘన స్వాగతం పలికిన వైసీపీ యువ నేత కరణం వెంకటేష్**



చీరాల, మార్చి30, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చీరాల విచ్చేయగా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి, చీరాల వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో,ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసిన మర్యాదపూర్వకంగా సిద్దార్థ్ రెడ్డి ని సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి,వైసీపీ యువనేత కరణం వెంకటేష్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, అతి తక్కువ కాలంలో, చీరాల ప్రజల ఆదరాభిమానాలను సంపాదించుకున్నారని వెంకటేష్‌ని అభినందించారు. కార్యక్ర మంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్ బాబు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మరియు కో ఆప్షన్ సభ్యులు, మరియు వైఎస్ఆర్ సిపి అభిమానులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న ఆనందమే ఎమ్మెల్యే లక్ష్యం



చీరాల, మార్చి30, ప్రజాపాలన : రైతన్నలు వారి కుటుంబాలు ఆనందంగా ఉండటమే లక్ష్యం గా ఎమ్మెల్యే కరణం బలరామ్, ఆయన తనయుడు వైసీపీ యువనేత కరణం వెంకటేష్ లు కృషి చేస్తున్నారని వ్యవసాయసలహా మండలి, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణా రెడ్డి స్పష్టం చేశారు.చీరాల మండలం పిట్టు వారి పాలెం పంచాయతీ పరిధిలో మినుము పైరు ను,చీరాల మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి,ఆర్ బి కే అధికారిణి గీతా సభ్యులతో కలిసి పరిశీలించారు.మినుము పంటకు వచ్చేవైరస్ తెగులు గురించి మరియు నివారణకు పురుగుమందులు వాడే విధానం గురించి రైతులకు వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులైన నా గవిని యానాది రావు, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, పిట్టు పోలయ్య, బోయిన స్వాములు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తెలిపిన పలు సమస్యలను చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష? మూర్తి, ఆయన తనయుడు,వైసీపీ యువ నేత అయిన కరణం వెంకటేష్ బాబుల దృష్టికి తీసుకువెళ్లి, సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తానని చైర్మన్ కావూరి రమణారెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే గ్రంధికి ఆడిటర్ల అభినందన



భీమవరం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి). :శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ వల్లనే భీమవరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని పట్టణానికి చెందిన పలువురు ఆడిటర్లు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. భీమవరం పట్టణానికి జిల్లా కేంద్రం మంజూరు చేయడంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రేయింబవళ్లు కష్టపడి విజయం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జి జి వరప్రసాద్, జి సుబ్బారెడ్డి , బిఎస్ మూర్తి, సిహెచ్ బాల హనుమంతరావు, వి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రైల్వేస్టేషన్ ఎపిసోడ్లో మహేశ్ ఇరగదీశాడట!



మహేశ్ బాబు తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'సర్కారువారి పాట' సినిమా సిద్ధమవుతోంది. లవ్ .. యాక్షన్ .. కామెడీ ప్రధానంగా సాగే ఈ సినిమాకి పరశురామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఎపిసోడ్స్ ఈ సినిమాకి హైలైట్ గా నిలవనున్నాయి. దుబాయ్ .. గోవా .. స్పెయిన్ లలో ఈ సినిమాకి సంబంధించిన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లో ప్రత్యేకంగా వేసిన రైల్వే స్టేషన్ సెట్లో ఒక భారీ యాక్షన్ సీన్ ను చిత్రీకరించారు. ఈ సినిమా హైలైట్స్ లో ఈ సీన్ ఒకటిగా ఉంటుందని అంటున్నారు. ఈ సీన్ తో ఈ సినిమా షూటింగు పార్టు పూర్తయిందని చెబుతున్నారు. ప్రస్తుతం ప్యాచ్ వర్క్ జరుగుతుందని అంటున్నారు. అయితే ఈ సినిమా షూటింగు పార్టు పూర్తయినట్టుగా అధికారిక ప్రకటననైతే రాలేదు. 'గీత గోవిందం' తరువాత పరశురామ్ చేస్తున్న సినిమా ఇది. అందువలన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక సుకుమార్ చెప్పిన కథను కాదనుకుని పరశురామ్ కి మహేశ్ ఛాన్స్ ఇచ్చాడు. దాంతో సహజంగానే అంతగా ఈ కథలో ఏవుందనే ఆసక్తి అందరిలో పెరిగిపోతోంది. ఈ సినిమాకి యాక్షన్ సీక్వెన్స్ హైలైట్ అని చెబుతున్నారు. కానీ సంగీతం ప్రత్యేకమైన ఆకర్షణగా నిలవనుందనే విషయం పాటలకు వస్తున్న రెస్పాన్స్ ను చూస్తుంటేనే తెలిసిపోతోంది. తమన్ స్వర పరిచిన బాణీల్లో ఇప్పటికే ' కళావతి' .. 'పెన్నీ' పాటలు పాప్యులర్ అయ్యాయి. రికార్డుస్థాయి వ్యూస్ ను రాబడుతూ దూసుకుపోతున్నాయి. 'ఉగాది'కి థర్డ్ సింగిల్ వదలనున్నట్టు చెబుతున్నారు. ఇక ఈ సినిమాలో మహేశ్ – వెన్నెల కిశోర్ కాంబినేషన్లో వచ్చే కామెడీ సీన్స్ కూడా ప్రేక్షకులను ఒక రేంజ్ లో నవ్విస్తాయని అంటున్నారు. తొలిసారిగా ఈ సినిమాలో మహేశ్ బాబు సరసన కీర్తి సురేశ్ అందాల సందడి చేయనుంది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేశ్ కి సరైన హిట్ పడలేదు. పూజ – రష్మిక రీసెంట్ గా ఫ్లాపుల బారిన పడటం వలన ఇంకా వాళ్లకి దగ్గరలోనే కీర్తి ఉంది. లేదంటే వాళ్లకి ఆ ఆమె చాలా దూరంగా వెళ్లిపోయేది. అందువలన ఈ సినిమాపై ఆమె చాలా గట్టిగానే ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ అవుతుందనే బలమైన నమ్మకంతో ఉంది. ఆమె నమ్మకాన్ని ఈ సినిమా ఎంతవరకు నిలబెడుతుందనేది చూడాలి.


## "కేజీఎఫ్2" కోసం డైలాగ్స్ రాసిన యష్




థియేట్రికల్ ట్రైలర్ విడుదలైన తర్వాత చాప్టర్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం కోసం దేశ వ్యాప్తంగా ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను దర్శకుడు వెల్లడించాడు. కేజీఎఫ్ 2 ట్రైలర్ చూసిన చాలా మందికి యష్ చెప్పిన వయొలెన్స్ డైలాగ్ బాగా నచ్చింది. ఇప్పుడు ఆ డైలాగ్ని యష్ స్వయంగా రాశాడని ప్రశాంత్ నీల్ వెల్లడించాడు. ఈ సినిమాలో తన పాత్ర కోసం యష్ చాలా డైలాగ్స్ రాశాడని దర్శకుడు పేర్కొన్నాడు. హొంబలే ఫిలింస్ ఈ పాన్ ఇండియన్ సినిమాను భారీ స్థాయిలో నిర్మించింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటించింది, ఇందులో సంజయ్ దత్, రవీనా టాండన్, రావు రమేష్, ప్రకాష్ రాజ్ మరియు ఇతరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఏప్రిల్ 14, 2022న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించారు.

## మెగాస్టార్ 154లో రవితేజ రోల్ పై ఇంట్రెస్టింగ్ క్లారిటీ.!

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి ఏకకాలంలో మూడు సినిమాలు చేసేస్తున్న సంగతి తెలిసిందే. మరి వాటిలో రెండు రీమేక్ సినిమాలు కాగా ఒకటి డైరెక్ట్ సినిమా ఉంది. మెగాస్టార్ 154వ సినిమాగా దర్శకుడు కె ఎస్ రవీంద్ర(బాబీ) తెరకెక్కిస్తున్న ఈ సినిమా అయితే ఒకింత స్పెషల్ గా మారింది అని చెప్పాలి. మెగాస్టార్ కెరీర్ లోనే మరో క్రేజీ మాస్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తుండగా ఈ చిత్రంలో మళ్ళీ చాలా కాలం తర్వాత మాస్ మహారాజ రవితేజ కూడా మెగాస్టార్ తో స్క్రీన్ పంచుకుంటున్నారని తెలిసింది. అయితే ఈ సినిమాలో రవితేజ మెగాస్టార్ కి తమ్ముడుగా కనిపిస్తాడని ఆల్రెడీ ఉన్న టాక్. మరి ఇప్పుడు రవితేజ పాత్రపై మరో ఇంట్రెస్టింగ్ డీటెయిల్ వినిపిస్తుంది. దీని ప్రకారం రవితేజ ఈ చిత్రంలో మరీ యంగ్ రోల్ లో కాకుండా ఓ తండ్రి పాత్రలో ఫ్యామిలీ మ్యాన్ గా కనిపిస్తాడట. ఇలా కథలో ఆసక్తిగా తన రోల్ కనిపిస్తుందని తెలుస్తుంది. మళ్ళీ చాలా కాలం తర్వాత ఈ కాంబో వస్తుండడంతో అందరిలో మంచి ఆసక్తి నెలకొంది మరి ఈసారి ట్రీట్ ఎలా ఉంటుందో చూడాలి.




## చరణ్ స్పీడ్ మామూలుగా లేదుగా.. అప్పుడే అక్కడ తేలాడు




నిన్న మొన్నటి వరకు ఆర్ ఆర్ ఆర్ సినిమా ప్రమోషన్ లో మునిగిన రామ్ చరణ్ అప్పుడే శంకర్ సినిమా షూటింగ్ లో తేలాడు. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ప్రస్తుతం రామ్ చరణ్ తో పాటు కీలక నటీనటులపై చిత్రీకరణను దర్శకుడు శంకర్ నిర్వహిస్తున్నాడు. రామ్ చరణ్ 'ఆర్ఆర్ఆర్' సినిమా ఇచ్చిన సక్సెస్ జోష్ లో ఉన్నాడు. పాన్ ఇండియా స్టార్ గా రామ్ చరణ్ మారిపోయాడు. దాంతో శంకర్ సినిమా పై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. తమిళ దర్శకుడు శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన ప్రతి సినిమా కూడా భారీ తనంతో పాటు అద్భుతమైన ఎమోషన్స్ మరియు మంచి మెసేజ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు చరణ్ తో ఆయన తెరకెక్కిస్తున్న సినిమా కూడా సమాజంలో ఉన్న చెడును ఎత్తి చూపిస్తూ ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. పెద్ద ఎత్తున అంచనాలున్న ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఆర్ ఆర్ ఆర్ సినిమా షూటింగ్ మరియు ప్రమోషన్ కార్యక్రమాల వల్ల ఎన్టీఆర్ ఇప్పటి వరకు తన తదుపరి సినిమా ను మొదలు పెట్టలేదు. కాని రామ్ చరణ్ మాత్రం ఇప్పటికే శంకర్ సినిమా ను మొదలు పెట్టడం తో పాటు సగానికి పైగా పూర్తి చేశాడు. జూన్ లేదా ఆగస్టు లో సినిమా షూటింగ్ ను ముగించే అవకాశాలు ఉన్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరో వైపు గౌతమ్ తిన్న నూరి దర్శకత్వంలో ఒక సినిమా ను చరణ్ చేయబోతున్నాడు. రికార్డు స్థాయి వసూళ్లను దక్కించుకున్న ఆర్ ఆర్ ఆర్ సినిమా తర్వాత చరణ్ ఏ సినిమా చేసినా కూడా ఖచ్చితంగా మంచి వసూళ్లు నమోదు చేయడం ఖాయం. అందుకు తగ్గట్లుగా కాస్త ప్లాన్ చేసుకుని భారీ సినిమాలను విడుదల చేస్తే ఖచ్చితంగా మరో బ్లాక్ బస్టర్ ను చరణ్ దక్కించుకునే అవకాశం క్లీయర్ గా ఉంది. శంకర్ వంటి దిగ్గజ దర్శకుడితో ఈయన సినిమా చేయడం వల్ల కన్ఫర్మ్ గా అంచనాలు భారీగా ఉంటాయి. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ గా కియారా అద్వానీ నటిస్తుండగా కీలక పాత్రలో అంజలి కనివించబోతున్న విషయం తెల్సిందే. ఇంకా ఈ సినిమా లో సునీల్ శ్రీకాంత్ ఇంకా ప్రముఖ నటీ నటులు నటిస్తున్నారు. శంకర్ రోబో 2 తర్వాత ఇండియన్ 2 ను మొదలు పెట్టాడు. కాని కొన్ని కారణాల వల్ల ఇండియన్ 2 సినిమా క్యాన్సిల్ అయ్యింది. ఇప్పుడు చరణ్ సినిమా ను వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాడు

## అశోక వనంలో అర్జున కళ్యాణం కోసం సింగర్ గా మారిన డైరెక్టర్


యువ నటుడు విశ్వక్ సేన్ తదుపరి చిత్రం అశోక వనంలో అర్జున కళ్యాణం. విద్యా సాగర్ చింతా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్సార్ ధిల్లాన్ హీరోయిన్ గా నటించింది. ఇప్పుడు, మేకర్స్ తదుపరి పాట వివరాలను వెల్లడించారు. రెండు ఎనర్జిటిక్ పాటలను విడుదల చేసిన తర్వాత, మేకర్స్ పెప్పీ ట్రాక్ తో కూడిన బ్రేక్ అప్ సాంగ్ను విడుదల చేయడానికి ప్లాన్ చేసారు. ఈ పాటను ప్రకటించేందుకు విశ్వక్ సేన్ మరియు సినిమా రచయిత రవికిరణ్ కోలాతో కూడిన ఫన్నీ ప్రోమోను బృందం ఆవిష్కరించింది. రాంసిలక అనే టైటిల్ తో ఈ పాటను రేపు విడుదల చేయనున్నారు. రవికిరణ్ కోలా స్వరాలు సమకూర్చడంతో పాటు పాట కూడా పాడారు. ఎస్విసిసి డిజిటల్ బ్యానర్పై బాపినీడు బి మరియు సుధీర్ ఈదర నిర్మిస్తున్న ఈ చిత్రానికి జై క్రిష్ సంగీతం అందించారు. రొమాంటిక్ కామెడీ డ్రామా ఏప్రిల్ 22, 2022న థియేటర్లలో విడుదల కానుంది.




## పవన్ రెండు పడవల మీద ప్రయాణం ఎలా సాగుతుందో..?



కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న పవన్ కళ్యాణ్.. గతేడాది 'వకీల్ సాబ్' చిత్రంతో కంబ్యాక్ ఇచ్చారు. వచ్చీ రావడంతోనే వరుసగా సినిమాలకు సైన్ చేస్తూ అభిమానులను ఖుషీ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల లోపు వీలైనన్ని ఎక్కువ సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నారో ఏమో తెలియదు గానీ.. కెరీర్ లో ఎన్నడూ లేని విధంగా ఒక మూవీ షూటింగ్ దశలో ఉండగానే మరో ప్రాజెక్ట్ ని సెట్స్ మీదకు తీసుకొచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. కాకపోతే కరోనా మహమ్మారి రాకతో పవన్ కళ్యాణ్ ప్లాన్స్ అన్నీ తారుమారు అయ్యాయి. షూటింగ్స్ ఆలస్యం అవ్వడంతో ఈ ఏడాది కాలంలో ఒక్క సినిమా మాత్రమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంకా మూడు అధికారికంగా ప్రకటించిన చిత్రాలను పూర్తి చేయాల్సి ఉంది. ఇవి ఎప్పుడు కంప్లీట్ అవుతాయో అని ఆలోచిస్తున్న తరుణంలో.. ఇప్పుడు పవన్ మరికొన్ని ప్రాజెక్ట్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని తెలుస్తోంది. జీ స్టూడియోస్ వారితో పవన్ కళ్యాణ్ రెండు సినిమాల కోసం ఒప్పందం కుదుర్చుకోనున్నారని టాక్ వినిపిస్తోంది. 'వినోదయ సీతమ్' అనే తమిళ్ రీమేక్ లో నటించాడని పీకే రెడీ అవుతున్నారని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఇప్పటికే జీ గ్రూప్ సిద్ధమైంది. పీపుల్స్ మీడియా బ్యానర్ లో కలిసి ఈ చిత్రాన్ని ప్రొడ్యూన్ చేయనున్నారని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ మరియు అతని మేనల్లుడు సాయి తేజ్ కలిసి ఈ రీమేక్ సినిమా చేస్తారని టాక్. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు లేటెస్టుగా పవన్ తో మరో డీల్ క్లోజ్ చేసేందుకు జీ గ్రూప్ సంస్థ ముందుకు వచ్చిందట. ఈ ఒప్పందం కుదిరితే పవన్ తదుపరి రెండు సినిమాలకు జీ వారే ఫైనాన్స్ చేయనున్నారు. పవన్ డీల్స్ వెనుక అతని సన్నిహితుడు అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సహాయం చేస్తున్నారని సినీ వర్గాల్లో టాక్. ఇటీవల 'భీమ్లా నాయక్' సినిమాతో ప్రేక్షకులను అలరించిన పవన్ కళ్యాణ్.. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'హరి హర వీర మల్లు' అనే పాన్ ఇండియా మూవీలో నటిస్తున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో 'భవదీయుడు భగత్ సింగ్' అనే సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లాల్సి ఉంది. ఇదే క్రమంలో సురేందర్ రెడ్డి తో ఓ భారీ ప్రాజెక్ట్ చేయనున్నాడు. పవన్ వరుస ప్రాజెక్ట్స్ లైన్ లో పెడుతుండటంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. కానీ స్టార్ హీరో సినిమాలతో పాటుగా రాజకీయాలు కూడా చేయాల్సి ఉంది. బీజేపీ రూట్ మ్యాప్ వేస్తే వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ప్రచారం మొదలు పెట్టడానికి జనసేన అధినేత రెడీగా ఉన్నారు. అలానే ఇతర పార్టీలతో పొత్తులపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. పవన్ కళ్యాణ్ మళ్లీ పాలిటిక్స్ లో బిజీ అయిపోతే సినిమాల షూటింగ్ లలో పాల్గొనడానికి తీరిక దొరుకుతుందా అనే సందేహాలు అభిమానుల్లో ఉంది. ఒవైపు సినిమాలు మరోవైపు రాజకీయాలు అంటూ పవన్ రెండు పడవల మీద బ్యాలన్స్ గా ప్రయాణం చేయగలరా? అని అందరూ ఆలోచిస్తున్నారు. మరి పవన్ ప్రణాళికలు ఏ విధంగా ఉంటాయో చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com